నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | ఫిబ్రవరి 03, 2024 | www.navatelangana.com



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్



రాజాపూర్ మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో మలగాళ్ల పోచమ్మ(80) అనారోగ్యంతో మరణించారు. మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, ఎన్నం కుమార్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, నర్సింలు, నర్సింగరావు, చంద్రయ్య, సత్యం, ఆంజనేయులు, శంకరయ్య నరసింహులు నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మూడవ వార్డులో భూములను కాపాడండి

నవతెలంగాణ- జడ్చర్ల



మూడవ వార్డులో 10 శాతం భూములను కాపాడండని కాంగ్రెస్ నాయకులు అనంతకిషన్ అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ 3వవార్డు పరిధిలో 10శాతం జీ పీ భూములు ఆక్రమణకు గురి అవుతున్నాయి. కావున వెంచర్ల లేఅవుట్ లను పరిశీలించి వాటిని గుర్తించి ఆయా స్థలాలలో మున్సిపల్ ప్రభుత్వ బోర్డు లు ఏర్పాటు చేయాలన్నారు. వాటిని పార్కులుగా అభివృద్ధి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కి 3వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు అనంతకిషన్ వినతి పత్రం ఇచ్చారు.

## ఖాతాదారులందరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలి

- ఏపీజీవీబీ మేనేజర్ రాజశేఖర్



నవతెలంగాణ- మిడ్జిల్

బ్యాంకులో ఉన్న ఖాతాదారులందరూ బ్యాంకు రుణాలు సక్రమంగా చెల్లించి బ్యాంకుల బలోపేతానికి కృషి చేయాలని ప్రభుత్వం తీసుకువస్తున్న బ్యాంకు స్కీం పథకాలు ప్రజ లందరూ సద్వినియోగం చేసు కోవాలని సంగమేశ్వర గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. నాబార్డ్, ఏపీజీవీబీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలం వల్లభురావు పల్లి గ్రామంలో నాబార్డ్, ఏపీజీవీబీ బ్యాంకు మిడ్జిల్ వారి సహకారంతో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలపై కళాకారుల చేత పాటల రూపంలో ప్రజలకు వివరించారు. బ్యాంకులలో ఉండే స్కీమ్స్, ముద్ర లోన్స్ ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన ఇన్సూరెన్స్ అందరూ అప్లై చేసుకోవాలని ఏపీజీవీబీ ఫీల్డ్ ఆఫీసర్ శంకర్ సూచించారు. కార్యక్రమంలో నాబార్డ్ సిబ్బంది మహేష్ , వినోద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సాయిలు, పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకి సన్మానం

నవ తెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ పోలీస్ స్టేషన్ నుండి బదిలి అయిన ఎస్సై వెంకట్ రెడ్డి గారికి శాలువాకప్పి వీడ్కోలు తెలుపుతూ మరియు ఇప్పుడే నూతనంగా ఎస్సైగా చార్జి తీసుకున్న కే రవి ఎస్సైకి స్వాగతం పలికారు. తిరుమలాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు లింగం, సీనియర్ నాయకులు చుక్క నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ రాజు యువ నాయకులు వార్డు సభ్యులు మేకల శ్రీనివాస్,రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతకింది కృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చరణ్ కుమార్, యువ నాయకులు రహమద్ పాషా, వీరేష్ నాయక్, రాజు, తదితరులు పాల్గొన్నారు

## యూటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు కిష్టయ్య నాయక్ కృష్ణయ్య




నవతెలంగాణ- హన్వాడ

మహబూబ్‌నగర్‌లోని యూటీఎఫ్ భవనంలో హన్వాడ మండల సభ శుక్రవారం జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమాదేవి గార్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల్లో నూతనంగా మండల అధ్యక్షునిగా కిస్త్య నాయక్ ప్రధాన కార్యదర్శిగా కాలే కృష్ణయ్య సల్లోనిపల్లి గార్లను ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కే సంపత్ కుమార్‌ను ఎన్నుకున్నారు మహిళా ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి ఉపాధ్యక్షురాలు జ్యోతీశ్వరి బాబు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కిష్ట నాయక్ ప్రధాన కార్యదర్శి కాలే కృష్ణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు బాధ్యతను నిర్వహిస్తామన్నారు. మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న యూటీఎఫ్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## జిఎంఆర్ నిర్లక్ష్యంతో వృద్ధురాలు మృతి

నవతెలంగాణ - బాలానగర్



బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి జిఎంఆర్ సమస్త జాతీయ రహదారి ఇరుపక్కల మురుగు కాల్వలను నిర్మించారు. గురువారం రాత్రి సాటి బుచ్చమ్మ అనే వృద్ధురాలు మురికి కాల్వలో పడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. జిఎంఆర్ సంస్థ గ్రామం ఇరుపక్కల జాతీయ రహదారిపై మురికి కాలువలు నిర్మిం చారు. పైకప్పులు ఏర్పాటు చేయక పోవడంతో చెత్తాచెదారం నీరు నిలిచిపోవడంతో దురుగంద వాసన వెదజల్లడంతోపాటు వృద్ధురాలు కాలువలో పడి మృతి చెందడంతో గ్రామస్తులు జిఎంఆర్ సంస్థ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలానగర్ మాజీ సర్పంచ్ సాటి శ్రీనివాస్ యాదవ్ తల్లి బుచ్చమ్మ గురువారం రాత్రి మురికి కాలువలో పడి మృతి చెందడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో నివసిస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన వారు చెత్తాచెదారం తెచ్చి పాటు కాలువలో పడేయడంతో నీరు నిలిచిపోవడంతో పాటు మురికి కంప చెట్లు పెరిగిపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు మురికి కాలువలు శుభ్రం చేయాలిఅని అన్నారు.

## పంచాయతీల్లో ప్రత్యేక పాలన

**హన్వాడ** : గ్రామాల్లో సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది గ్రామాల్లో ప్రతి పంచాయతీకి ఎంపీడీవో తహసీల్దార్లు ఉద్యోగుల ను ప్రత్యేక అధికారులుగా నియమించారు. వారు గ్రామాల్లో పర్యటించి సమస్యల గురించి తెలుసుకునేందుకు పంచాయతీలను సందర్శించారు. పంచాయతీల్లో ఉన్న సమస్యల పట్ల ప్రత్యేక అధికారులు ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ,తహసీల్దార్ కిష్ట నాయక్ గ్రామాలను సందర్శించి పరిశీలించారు.

**గండీడ్** : సర్పంచుల పదవీకాలం ముగియడంతో మండల పరిధిలోని గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది.మేజర్ గ్రామపంచాయతీలకు గెజిటెడ్ స్థాయి తహసీల్దార్, ఎంపీడీవో,ఏఈ అధికారులను, చిన్న గ్రామ పంచాయతీలకు డిప్యూటీ తహసీల్దార్,సీనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారులు బాధ్యతలో ఉన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు.కొంరెడ్డిపల్లి గ్రామంలో ప్రత్యేక అధికారిగా పంచాయతీరాజ్ ఏఈ.జీజే.రాబర్ట్ బాధ్యతలను స్వీకరించారు. కార్యక్రమంలోజడ్పీటీసీ సభ్యుడు మాచారం శ్రీనివాస్ రెడ్డి,సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్,పంచాయతీ కార్యదర్శి రామచందర్ పాల్గొన్నారు.

## బాలానగర్ ఎస్సై తిరుపాజి

**బాలానగర్** : బాలానగర్ మండల కేంద్రంలో ఎస్సైగా పనిచేసిన శ్రీనివాస్ మహబూబ్‌నగర్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శుక్రవారం మహబూబ్‌నగర్ సిసిఎస్ నుండి తిరుపాజీ బాధ్యతలు స్వీకరించారు. ఇదే రోజు బాలానగర్లో జరుగుతున్న ప్రమాదాల గురించి తెలుసుకో వడానికి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ,డిఎస్పీలు ,సిఐలు, బాలనగర్ లో జరు గుతున్న ప్రమాదాల పైన ఆరా తీశారు.

# నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌పై గురి

- గోరెటి వెంకన్న, ఆర్ఎస్‌ప్రవీణ్, మందకృష్ణ
- సంపత్‌కుమార్, డాక్టర్ చెన్నయ్యలు సైతం టికెట్ కోసం ఆరాటం
- ఎస్సీ నియోజకవర్గంలో తీవ్రమైన పోటీ
- ఇంకా స్థానికులు బరిలో దిగుతారని ప్రచారం
- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపి, బీఎస్పీ నుంచి బరిలో

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అధిక స్థానాలను దక్కించుకున్న కాంగ్రెస్ పార్లమెంటు ఎన్నికల్లోనూ విజయం సాధించాలని తహ తహ లాడుతోంది. 14 ఎమ్మెల్యే సీట్లకు గాను 12 సీట్లను గెలుపొందింది. అలంపూర్ ,గద్వాలలో బీఆర్ఎస్ విజయం సాధించింది.ఇక దూకుడు పార్లమెంటు ఎన్నికల్లో చూపాలని కాంగ్రెస్ ముందుకు వెల్తుంటే బీఆర్ఎస్, బీజేపిలు మాత్రం కాంగ్రెస్‌ను కట్టడి చేసేందుకు బరిలో దీటైన వారిని దించాలన్న యోచనలో ఉన్నారు. కాంగ్రెస్ నుండి ఎఐసీసీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, మల్లురవి,డాక్టర్ చెన్నయ్య, కొడిదల రాము, పోటీ పడుతుండగా బీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ నుండి గోరెటి వెంకన్న, లేక గువ్వల బాలరాజులలో ఎవరినైనా ఒకరిని బరిలో దించుతారనే ప్రచారం ఉంది. ఇక బీఎస్పి నుంచి ఆ పార్టీ చీఫ్ ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్, బీజేపి నుంచి బంగారు శ్రుతి బరిలో దించుతారే ఊహగానాలు వస్తున్నాయి.

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ మల్లు రవి డిల్లీ అధికార ప్రతినిధిగా ఎంపిక చేశారు. తాజాగా నాగర్‌కర్నూల్ ఎంపిగా బరిలో ఉంటానని చెబుతున్నారు. ఇతనికి స్థానికేతరుడనే ప్రచారంతో పాటు మాల సమాజిక వర్గానికి చెందినవాడు. అందుకే స్థానిక వ్యక్తు లకే అవకాశం ఇవ్వాలని పలువురు కొరుతున్నారు. మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ పోటీ పడే అవకాశాలు ఉన్నాయి. ఇతను మొన్న జరిగిన అసంబ్లీ ఎన్నికల్లో అలంపూర్ నుండి పోటీ చేసి ఓడిపోయారు. డాక్టర్ చెన్నయ్య నాగర్‌కర్నూల్ పట్టణంలో ఆస్పత్రి నడుపు తూ..ప్రజల మధ్యన ఉన్నారు. డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. ఇతను సైతం టీకెట్ అడుతున్నట్లు తెలుస్తోంది.ఇక కాంగ్రెస్ యువజన విభాగం నుండి ఉమ్మడి జిల్లాలో ఇప్పుడు నాగర్‌కర్నూల్ జిల్లాలో అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. క్రియాశీలకంగా పనిచేస్తున్న రాముకు ఈ నియోజకవర్గంలో పట్టు ఉంది.

బీఆర్ఎస్ శ్రేణులు ఓటమినుండి ఇంకా తేరుకోలేదు. పోటీ చేయడానికి సైతంససేమిరా అంటున్నారు. అయితే ఎంపి పోతుగంటి రాములు అతని కుమారుడి కోసం బీజేపి నుండి ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక మిగిలింది ప్రముఖ వాగ్గేయ కారుడు రచయిత హంస అవార్డు, కేంద్ర సాహిత్య అకాడమి చేత అవార్డు, డాక్టరేట్‌తో పాటు అనేక సార్లు గౌరవించబడిన తాజా ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న బరిలో నిలపాలనే యోచనలో అదిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంత వాసి ప్రతి ఒకరికి తెలిసి వారు.







అందుకే ఆయన అయితే గెలుపు సునాయసం అవుతుందనే ప్రచారం ఉంది. ఇక మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సైతం ఉన్నా సొంత నియోజకవర్గంలోనే 50 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇక ఏడు నియోజకవర్గాలు అంటే ఆయన గెలువడం కష్టమేనని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బీజేపి నుండి బంగారు శ్రుతి పేరు వినిపిస్తోంది. ఈమేయ గతంలో ఇక్కడి నుండి పోటీ చేశారు. స్థానికేతరులనే విమర్శలు ఉన్నాయి. ఇక బీఎస్‌పి నుండి పోటీ పడే వ్యక్త ఆపార్టీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అని తెలుస్తోంది. ఈయనకు అలంపూర్ వాసి విద్యారంగంలో సేవలలు అందించి ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చారు. ఈయన నాగర్‌కర్నూల్ నుండి పోటీ చేస్తే... గెలుపోటములపై తీవ్ర ప్రబావం పడే అవకాశాలు ఉన్నాయి.



## 19నుంచి శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఎంతమంది భక్తులు వచ్చినా బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా అధికారుల సముదాయ భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి 27 వరకు జరిగే శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో జిల్లా అధికారులు , యంత్రాంగం అప్రమత్తం గా ఉండాలని ఆయన సూచించారు. ఎన్నో సంవత్సరాల నుండి ఎంతో గొప్పగా ఈ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ సారి ఇంకా కొంత శ్రద్ధ తీసుకొని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఆయన సూచించారు. కోరి కొలిచిన వారికి కొంగు బంగారం గా ఎంతో చరిత్ర కలిగిన పేదల తిరుపతి కి ఈ సంవత్సరంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఉచిత బస్ ప్రయాణం కూడా ఉండడం వల్ల 25-30 శాతం మహిళా భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తారని ఆయన చెప్పారు. ఈ నెల 24న లక్షకు పైగా భక్తులు గరుడ వాహన సేవ, మరియు రథోత్సవం కార్యక్రమం సందర్భంగా వస్తారన్నారు.వివిధ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అత్యధి,కంగా వస్తారన్నారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికా రులను ఆదేశించారు. అనంతరం బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ రవి గుగులోత్, ప్రొఫెషనల్ ఎస్పీ శ్రీ చిత్తరంజన్, అదనపు కలెక్టర్ శ్రీ శివేంద్ర ప్రతాప్, డిఎస్పీ, డీపీఆర్ఓ , వేంకటేశ్వర్లు, యంపిడిఓ జ్యోతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మికుల సదస్సు

నవతెలంగాణ- హన్వాడ

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఉపాధిహామీ కార్మికుల సదస్సును శుక్రవారం తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూని యన్, తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. సామాజిక తనిఖీలో భాగంగా ఉపాధి కూలీలు ప్రభుత్వ అధికారులు యూనియన్ నాయకులు పాల్గొని మాట్లాడారు. మొదట సామాజిక తనిఖీ లు భాగంగా ఉపాధి హామీ కార్మికుల సమస్యల గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ద్వారా డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న, దళిత నాయకులు జంబులయ్య ,తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యదర్శి వెంకటేశ్వరమ్మ మాజీ సర్పంచ్ రేవతి , రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గన్నారం స్వాతి మండల పరిషత్ ఏపీవో హైమా వతమ్మ సోషల్ ఆడిట్ సిఆర్‌పి రవి లక్ష్మీ నారాయణ, మన్యం, బాలయ్య ,బాల రాజ్ ,డాక్టర్ సత్యం, బాలకృష్ణయ్య పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రయోగ పరీక్షలు

**మహబూబ్ నగర్** : మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్న ట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2వ రోజు 7 కళాశాలల్లో జనరల్ ప్రాక్టికల్స్, 10 కళాశాలల్లో ఒకేషనల్ ప్రాక్టికల్స్ నిర్వహించినట్లు తెలిపారు.. శుక్రవారం పరీక్ష కేంద్రం తనిఖీ చేసిన అనంతరం పరీక్షల కన్వీనర్ డా.శ్రీధర్ సుమన్ పలు పరీక్షా కేంద్రా లను సందర్శించి పలు సూచనలు చేసారు. ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు కళాశాల సిబ్బంది విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించడానికి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఉదయం జనరల్ 1192 విద్యార్థులకు గాను, 1166 మంది విద్యార్థులు హాజరు కాగా, 26 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ 1135 విద్యార్థులకు గాను, 1039 మంది విద్యార్థులు హాజరు కాగా, 96 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జనరల్ 1074 విద్యార్థులకు గాను, 1056 మంది విద్యార్థులు హాజరు కాగా, 18 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ 1100 విద్యార్థులకుగాను, 1059 మంది విద్యార్థులు హాజరు కాగా, 41 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

## నాగర్ కర్నూల్ ఎంపీ టిక్కెట్ ఇవ్వాలని కొడిధల రాము దరఖాస్తు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

గాంధీభవన్‌లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి అభ్యర్థి త్వానికై ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ దీపదాస్ మేడమ్ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డితో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. తర్వాత గాంధీభవన్ అకౌంటెంట్ ప్రతాప రెడ్డి కి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిత్వానికి నాగర్ కర్నూల్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొడిదల రాము దరఖాస్తు ఇచ్చారు. కోడిదల రాము సోము పలు సేవా కార్యక్రమాలతో పాటు పార్టీని పార్లమెంటు పరిధిలో అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ఆయన నిరంతరం పని చేశారు. కరోనా కష్ట కాలంలో ఎంతో ధైర్యంతో పార్టీ కండు వాను భుజాన వేసుకుని చెంచుగూడాలలో చెంచు పెంటలలో ప్రజలకు పౌష్టిక ఆహారాన్ని అందించడంతోపాటు జిల్లా కేంద్రంలో విస్తృతంగా సేవలు అందిం చడంతో పాటు జిల్లా కేంద్రంతో పాటు అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి ప్రాంతాలలో యువజన కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేసి సొంత నిధుల ద్వారా ఆయా ప్రాంతాలలో ప్రజలకు సేవలు అందించారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న కొడిదల రాము ఇంతకుముందు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా, జిల్లా యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, పార్లమెంటు ప్రధాన కార్యదర్శిగా, పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేసేందుకు యువకులను సమా యత్తం చేసేందుకు నిర్వహించిన కార్యక్రమాల వల్ల పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. కాబట్టి ఆయనకు పార్టీ టిక్కెట్ ఇస్తే తప్పకుండా అందరినీ కలుపుకు పోయి విజయం సాధించడం జరుగుతుంది.



## 16న గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె

- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఫిబ్రవరి 16 వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొనాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రామ్మోహన్ కోరారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ సమీకృత కార్యాలయం నందు డిపిఓ జిల్లా ప్రధాన అధికారి బి వెంకటేశ్వర్లు గారికి ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే సమ్మె భారత్ గ్రామీణ బందులో పాల్గొనుటకు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాలు సమ్మె నోటీసు జిల్లా అధికారికి గ్రామపంచాయతీ కార్మికుల యొక్క సమస్యల తో కూడిన వినతి పత్రం ఇచ్చారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మాకం రామ్మోహన్ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యవసాయ రైతు వ్యతిరేక విధానాలను నిరసనగా జాయింట్ ఫ్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన ట్రేడ్ యూనియన్లతో అఖిలభారత ఫెడరేషన్లు మరియు కిసాన్ మోర్చా 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బందును పిలుపునిస్తున్నారు ఈ బందుకు ప్రజలు కార్మికులు కర్షకులు రైతు సంఘాల నాయకులు వ్యవసాయ కూలీలు ఉపాధి హామీలో పని చేస్తే కూలీలు గ్రామీణ బందును విజయవంతం చేయాలని వారు కోరారు గ్రామపంచాయతీ సిబ్బంది అందరికీ పర్మినెంట్ చేయాలి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలి బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా తీసుకోవాలి వారిని అందరిని పర్మినెంట్ చేయాలి జీవో నెంబర్ 51 ని సవరించాలి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి విధి నిర్వహణలో ప్రమాదము జరిగి మరణిస్తే వారి కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లించాలి బీమా పథకం ద్వారా అమలు చేయాలి సహజ మరణానికి ఇన్సూరెన్స్ ఐదు లక్షలు ఇవ్వాలి గ్రామ పంచాయతీల్లో ఆదాయం ఉన్న గ్రామ పంచాయతీలను వేతనాలు ఇచ్చి అవకాశం కల్పించాలి ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబానికి ఒక ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

## వేగం కన్నా ప్రాణం మిన్న : ఎస్పీ



నవతెలంగాణ- బాలానగర్

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హర్షవర్ధన్ అన్నారు. శుక్రవారం బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై గత జనవరిలో జరిగిన రోడ్డు ప్రమాదం జరిగి ఐదుగురు మృతి చెందారని తెలిపారు. మళ్లీ ప్రమాదం జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటామని స్పీడ్ బ్రేకర్లు బ్రాడ్ గేట్లు పెంచుతామని ఆయన అన్నారు. జాతీయ రహదారి బాలానగర్ బస్టాండ్ కూడలి వద్ద ఫ్లై ఓవర్ నిర్మించే వరకు తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన అన్నారు. హైదరాబాదు నుండి అలంపూర్ చౌరస్తా వరకు ఎక్కడో ఒక దగ్గర రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నాయని వేగం కంటే ప్రాణం మిన్న అని అందుకే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బస్టాండ్ కూడలి వద్ద రోడ్డు మూయవద్దు జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ తిరుపతి .వెంకటేశ్వర రెడ్డి బాలానగర్ బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై ఉన్న రోడ్డును మూసివేస్తే వాహనదారులకు ప్రయాణికులకు పలు ఇబ్బందులు జరుగుతాయని జిల్లా ఓబీసీసెల్ చైర్మన్ తిరుపతి .వెంకటేశ్వర రెడ్డి ఎస్పీ దృష్టికి తెచ్చారు .అవసరమైతే సిబ్బందిని పెంచండి ట్రాఫిక్ ను నియంత్రణ చేయండి బ్రాడ్ గేర్లు అదనంగా ఏర్పాటు చేయండి అని ఏసుని దృష్టికి తెచ్చారు. సానుకూలంగా స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని అన్నారు. అడిషనల్ డిఎస్పి రాములు, డీఎస్పీ మహేష్ గౌడ్ జడ్చర్ల సిఐ నాగార్జున గౌడ్ బాలానగర్ ఎస్సై తిరుపతి , సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు కరదీపికల అందజేత



నవ తెలంగాణ -మహమ్మదాబాద్

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో శుక్రవారం శిక్షణ ఫౌండేషన్ ఎన్జీవో వారి ఆధ్వర్యంలో ప్రేరణ అభ్యాస ప్రదీపికలను పంపిణీ చేశారు. శిక్షణ ఫౌండేషన్ మెంటర్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ.1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ కరదీపికలు ఎంతో ఉపయోగం ఉంటుందని విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా కరదీపికలను తయారు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు సామర్థ్యాలు , సాధనకు మంచి క్రమశిక్షణ నాణ్యమైన విద్యను అందించేందుకు కరదీపికలు ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు జైపాల్ రెడ్డి, పీఆర్ టీయూ మండల అధ్యక్షుడు విజయానంద్ రెడ్డి, ఆయా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ- హన్వాడ



మండల కేంద్రంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు అన్వర్ హుస్సేన్ సోద రుడు అబేద్ హుస్సేన్ శుక్రవారం అకాల మృతి చెందారు. సంద ర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వెళ్లి అబేద్ హుస్సేన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటారని హామీ ఇచ్చారు ఆయన వెంట ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కర్నాకర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి నరేందర్ మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాసులు జంబులయ్య అనంతరెడ్డి ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శనివారం | ఫిబ్రవరి 03, 2024 | www.navatelangana.com

## కేంద్ర బడ్జెట్లో ఉపాధి కూలీలకు పెరగని నిధులు

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డిమాండ్



నవతెలంగాణ- వనపర్తి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేవలము 86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని, వాటిని మూడింతలు చేసి నిధులు కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జనాభాలో 32 శాతం ఉన్న కూలీలకు ప్రతి కూలి మనిషికి, కేటాయించిన బడ్జెట్ ప్రకారంగా కేవలం 35 రోజులకు మాత్రమే డబ్బులు సరిపోతాయన్నారు. ఈ సంవత్సరము పనిచేసిన వ్యవసాయ కూలీల బకాయి డబ్బులు చెల్లించడానికి 17,200 కోట్ల రూపాయలు బకాయి కింద చెల్లు అవుతాయన్నారు. మిగిలిన 68 వేల 8 వందల కోట్ల రూపాయలతో దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కూలీలకు కేవలము 28 రోజుల కూలీ పని దినాలు కల్పించడానికి మాత్రమే సరిపోతాయని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్లో 3 లక్షల కోట్ల రూపాయల కేటాయించి ప్రతి జాబు కార్డుకు 200 రోజుల పని దినాలు 600 రూపాయలు కూలి ఇవ్వాలని కూలీల తరపున డిమాండ్ చేశారు.

## క్షతగాత్రురాలిని పరామర్శించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ- వనపర్తి



వనపర్తి జిల్లా పానగల్ మండలం రేమద్దుల సీపీఐ(ఎం) గ్రామ కన్వీనర్ ఎం వెంకటయ్య తల్లి శాంతమ్మ ఇటీవల కింద పడి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వనపర్తిలో చికిత్స తీసుకుం టుంది. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి లు ఆమెను శుక్ర వారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.

## గద్దర్ పేరుపై అవార్డు ప్రకటనపై హర్షం

నవ తెలంగాణ- పెబ్బేరు

తెలంగాణ ప్రభుత్వం చలన చిత్ర కళాకారులకు అందించే నంది అవార్డు పేరును గద్దర్ అవార్డుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన తెలంగాణ సమాజం గర్విస్తుందని తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.రాంచంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం అయన మాట్లాడుతూ నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా మార్చినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణలో గత యాభై యేండ్లుగా జరిగిన పరిణామాలలో గద్దర్ ప్రమేయం వుందని ఆయన అన్నాడు.భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆయన కవిగా, వాగ్గేయకారుడిగా కీలకంగా పనిచేశాడని అన్నారు.గద్దర్ జయంతిని అధికారికంగా నిర్వహించడమే గాకుండా నంది అవార్డులను ఇప్పటి నుంచి గద్దర్ అవార్డులుగా ఇస్తామని ప్రకటించి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల హృదయాలను గెలుచుకున్నాడని ఆయన అన్నారు.

## కార్యకర్తల సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత

నవతెలంగాణ వనపర్తి

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. కంచిరావుపల్లి గ్రామానికి చెందిన కావలి.రాజు ఇటీవల విద్యుత్తు షాక్ కు గురై మరణించారు. ఇందుకుగానూ బిఆర్‌యస్ ప్రభుత్వపరంగా రైతు భీమా 5లక్షలు గతములో అందించామని తెలిపారు. అలాగే శుక్రవారం పార్టీ అందించనున్న 2 లక్షల రూపాయల బీమా చెక్కును మృతుని భార్య కావలి.సుజాతకు నిరంజన్ రెడ్డి శుక్రవారం తన స్వగృహంలో అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్, వైస్ ఛైర్మన్లు గట్టు యాదవ్, వాకిటి. శ్రీధర్, జెడ్పీటిసి లు పద్మ వెంకటేష్, మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్,రామ్ చందర్,టి.ఎన్.ఎల్లారెడ్డి,నాగరాజు గౌడ్,వడ్డే. రమేష్, శరత్ బాబు,బాను యాదవ్, కౌన్సిలర్లు,బి.అర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కు ఘన సన్మానం

నవ తెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామంలో గ్రామ సర్పంచ్ సరోజ రాఘవేందర్ పదవీకాలం ముగియడంతో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏం యాదయ్య మరియు గ్రామ యువకులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు వీరే

నవ తెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల మండలంలోని బొల్లారం ,కొర్లకుంట గ్రామాలకు పిజెపి ఏఈ ఈ, ప్రభు, గోపాల్దిన్నె , పుల్గర్ చర్ల డిప్యూటీ తాసిల్దార్ కృష్ణమూర్తి, నాగర్ల బండ తండ ,తూముకుంట మండల వ్యవసాయ అధికారి డా కేశ్వర్ గౌడ్, వల్లభాపురం, వల్లభాపురం తండా, వీపనగండ్ల ఎంపీడీవో కథలప్ప, రంగవరం, సంపత్ రావు పల్లి, సంగినేనిపల్లి ఎంపీ ఓ, శ్రీనివాసరావు, గోవర్ధనగిరి, కల్వరాల తహసీల్దార్ వరలక్ష్మి ప్రత్యేక అధికారులుగా నియామ అయ్యారు.అదేవిధంగా చిన్నంబాయి మండలంలోని గ్రామాలకు బెక్కెం, దగడపల్లి, వెలగొండ, మియాపూర్ పంచాయతీరాజ్ ఏఈ మెహర్ తేజ, గూడెం, లక్ష్మీ పల్లి, వెల్టూర్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, అయ్యవారిపల్లి, చెల్లపాడు , కాలూరు ఎంపీడీవో రవి నారాయణ, అమ్మాయి పల్లి, చ చిన్నమారూర్, చిన్నంబావి, గడ్డ బసాపురం, ఎంపీ ఓ రామస్వామి కొప్పునూరు, పెద్ద మారు, పెద్ద దగడ గ్రామాలకు తాసిల్దార్ ఇక్బాల్ ప్రత్యేక అధికారులుగా నియామించారు.

**ఆత్మకూరు :** ఆత్మకూరు ,అమరచింత మండల పరిధిలోని వివిధ గ్రామాలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. గ్రామాలలో సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో ఎన్నికలు నిర్వహించవలసిన వివిధ కారణాలతో వాయిదా పడడంతో ప్రత్యేక అధికారుల నియామకం తప్పనిసరి అయింది ,దీనితో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది. ఆత్మకూరు మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీల గాను బాలకిస్టా పురం,పిన్నెం, (రామకృష్ణా) కతే పల్లి (వినయ్ కుమార్) దేవర పల్లి,మేడిపల్లి, ( భాస్కర్ సింగ్) గుంటి పల్లి , తిప్పడంపల్లి,(ఆర్ వెంకటేశ్వర్లు )ఆరేపల్లి, జూరాల (కే నర్సింగరావు) మూల మల్ల (రాజు )మొట్లం( కె రమేష్)నియమితులైనారు. అమరచింత మండలంలో..లి మండలంలోని వివిధ గ్రామాలకు చంద్ర ఘడ్, చింతరెడ్డిపల్లి,( సులక్షణ )చంద్ర నాయక్ తండా, కొంకన్ వానిపల్లి, పామ్రెడ్డిపల్లి,( రెడ్యానాయక్) ఈర్లదిన్నె, మిట్ట నందిమల్ల ,నందిమల్ల,( జ్యోతి పర్వీయా ) ధర్మపురం ,నాగల్ కడూర్ ,సింగంపేట (పి నరసింహయ్య) కృష్ణంపల్లి, మస్తీపురం, నందిమల్ల ఎక్స్ రోడ్ ,(చాంద్ భాష) నియమితులైనారు.

## అనారోగ్యంతో బీఆర్ఎస్ కార్యకర్త మృతి

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలంలోని తిర్మలాయపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త పెద్ద నాగన్న అనారోగ్యంతో శుక్రవారం నాడు మరణించాడు.విషయం తెలుసుకున్న జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ మండల నాయకులతో కలిసి కుటుంబాన్నీ పరామర్శించారు.నాగన్న మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి ఓదార్పునిచ్చారు.వీరి వెంట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,సర్పంచ్ శారదకృష్ణ,ఎంపిటిసి సరస్వతి రాంచందర్, నాయకులు రవీందర్ రెడ్డి, ఆవుల బాలకృష్ణ,గడ్డమీది రవి, మనోజ్ కుమార్, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఉపాధి హామీ ఆవిర్భావ దినోత్సవం.

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని గుంటి పల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు ,మండల విద్యాధికారి భాస్కర్ సింగ్,గ్రామ కార్యదర్శి సుచరిత, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## కృష్ణయ్య యాదవ్ దంపతులకు సన్మానం

నవతెలంగాణ- వీపనగండ్ల.

మండల కేంద్రంలో మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ వ్యవసాయ పొలంలో పౌల్ట్రీ కోళ్ల ఫారం ప్రారంభించారు. చిన్నంబావి మండల జడ్పీటిసి కే సి రెడ్డి, వెంకటరమణమ్మ చిన్నారెడ్డి, కొప్పు నూరు, మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, కొప్పునూరు సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్ హాజరయ్యారు. అనంతరం ఎత్తం, కృష్ణయ్య యాదవ్ దంపతులను శాలువాతో ఘనంగా వారు సన్మానం చేశారు.

## ఎల్ఓసి చెక్కు అందజేత

నవతెలంగాణ - మదనాపురం

అనారోగ్యంతో ఉంటున్న బాధితుల చికిత్స కోసం కాంగ్రెస్ అండగా నిలుస్తుందని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తెలిపినట్లు వనపర్తి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ కార్యదర్శి ఖాజామైనద్దిన్ అన్నారు.శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు.మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన చున్నుపాష కిడ్నీ సమస్యలతో బాధపడుతు నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సూచించారు. బాధితుని చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహయనిధి నుండి 2,50,000 రూపాయల ఎల్ఓసి వచ్చిందన్నారు.దేవరకద్ర శాసన సభ్యులు జిఎంఆర్ ఎల్ఓసి కాపీని గ్రామ నాయకులకు ఇచ్చినట్లు వెల్లడించారు.బాధితుని చికిత్స కోసం చొరవ తీసుకుని చికిత్సల కోసం సిఎం సహాయనిధిని మంజూరు చేయించిన జిఎంఆర్ కు ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపిపి అక్కల మహదేవన్ గౌడ్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకుంట శేఖర్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నాగరాజు, మైనార్టీ నాయకులు నజీర్,నాయకులు తదితరులు ఉన్నారు.

రూ.9.13 కోట్ల అంచనా బడ్జెట్ కు

# కొత్తకోట మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం

- సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టాలి
- కౌన్సిల్ సభ్యులకు సూచించిన జిల్లా కలెక్టర్




నవతెలంగాణ వనపర్తి

కొత్తకోట మున్సిపాలిటీకి సంబంధించి 2024-25 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ ను మునిసిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. శుక్రవారం కొత్తకోట మున్సిపల్ కార్యాలయం లో బడ్జెట్ సమావేశం జరిగింది. మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేషిని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశం లో కొత్తకోట మున్సిపాలిటీకి సంబంధించి 2024-25 సంవత్సరానికి గాను రూ.9.13 కోట్ల అంచనా బడ్జెట్ ను మునిసిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. బడ్జెట్ సమావేశం సందర్భంగా అధి కారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిల్ సభ్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య గ్యాప్ లేకుండా, అందరూ సమన్వయం చేసుకొని మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషి చేయాలన్నారు. సమన్వయం చేసుకుంటే సమస్యలు నిర్ణీత కాలంలో పరిష్కారం అవుతాయన్నారు. కొత్తకోట మున్సిపాలిటీలో నీటి ఎద్దడిని తొలగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ కు సూచించారు. అంతేకాకుండా, ప్రణాళికాబద్ధంగా సకాలంలో శానిటేషన్ సక్రమంగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మదనాపురం రోడ్ల విస్తరణకు సంబంధించి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. అధికారులు సకాలంలో టాక్స్ లను సేకరించి ఆదాయం పై దృష్టి పెట్టాలని సూచించారు. అందరు అధికారులు బాధ్యతయుతంగా, ప్రజలకు జవాబుదారీగా ఉండే విధంగా చక్కగా పని చేయాలని ఆదేశించారు. ప్రజాపాలనలో భాగంగా అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ, డిజిటలైజేషన్ విషయంలో సహకరించిన అధికారులందరికీ కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. సిబ్బందిలో కమ్యూనికేషన్ గ్యాప్ ఉండకూడదని.. మున్సిపాలిటీ లో ఉన్న సమస్యలు అన్ని వేగంగా దశల వారీగా పరిష్కరించి అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. కొత్తకోటలో నీటి సమస్య పరిష్కారం చేసేందుకు ఎంతో శ్రమించి జలాశయం నుంచి నీటి విడుదలకు అనుమతించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు అభినందనలు తెలిపారు. కొత్తకోటలో మార్కెట్ నిర్మాణానికి రెవెన్యూ అధికారుల సహకారంతో పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, కొత్తకోటలో 30 పడకల ఆస్పత్రిని 50 పడకల ఆస్పత్రిగా మార్చేందుకు శ్రమిస్తున్నట్లు తెలిపారు. కరెంటు విషయంలో ప్రజలు ఎలాంటి దిగులు చెంద వద్దని 24 గంటలు కరెంటు ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నీటి, శానిటేషన్ సమస్యలు పరిష్కారం కోసం అధికారులతో సమన్వయంతో చర్చించి ముందుకు వెళ్లేలా కృషి చేస్తామన్నారు. రోడ్ల విస్తరణ పనులు కొనసాగించి, కొత్తకోట ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా కొత్తకోటలో ఉర్దూ కళాశాల ఏర్పాటుకు మంత్రితో చర్చించినట్లు వెల్లడించారు.

## విద్యార్థులు రాయటంలో నైపుణ్యం సాధించాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

విద్యార్థులు రాయడంలో నైపుణ్యం పెంచుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ అన్నారు. శుక్రవారం కొత్తకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అదనప కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధ మవుతున్నారని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చదవడంతో పాటు రాయడంలో నైపుణ్యం సాధించాలని ఆయన విద్యా ర్థులకు సూచించారు. పాఠశాలకు నిత్యం రావాలని అన్నారు విద్యార్థుల హాజరు శాతాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థుల రివిజన్ టెస్టులా మార్కులను ఆయన పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలలో మంచిగా రాసి చక్కని ప్రతిభ కనబరచాలని ఆయన సూచించారు బాగా చదివిన వాటిని గుర్తుపెట్టుకొని పరీక్షల్లో వ్రాసి ఉన్నతంగా రాణించాలని ఆయన తెలిపారు. ఆయన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించేలా చేయాలి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ప్రభుత్వ బిసి వసతి గృహాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించేలా వసతి గృహ సంక్షేమ అధికారులు కృషి చేయాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో వనపర్తి జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిక చేసిన వసతి గృహాలలో ట్యూటర్ల చేత ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ప్రతిరోజు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలని చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఏమైనా సందేహాలు ఉంటే వారి సందేహాలు తీర్చాలని విద్యార్థులలో పరీక్షల భయాన్ని పోగొట్టాలని పరీక్షలలో అన్ని ప్రశ్నలకు సమాధానం రాసే విధంగా తయారు చేయాలని వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన 75 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు పొందిన కొత్తకోట వసతి గృహ సంక్షేమ అధికారి విజయ గోపాల్పేట వసతి గృహంలో కామాటీగా పనిచేస్తున్న ఎం మాధవ కుమారును ఆయన అభినందించి సన్మానించారు .ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎస్ అంజనేయులు, బి జి అమృత్సాగర్ కె మాధవి ,బి శివయ్య పి కుమార స్వామి ,ఎస్ రమేష్ గౌడ్ ,ఎం జీవిత బి విజయ, కే కురుమూర్తి, టి నరేష్, ఎండి రఫీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడిద్దాం

- ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం
- ప్రతిపక్ష పార్టీల అనుబంధ సంఘాల పిలుపు



నవతెలంగాణ వనపర్తి

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడిద్దామని ప్రతిపక్ష పార్టీల అనుబంధ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యాలయంలో సిఐటియు- ఏఐటీయూసీ- ఐ ఎఫ్ టి యు- తెలంగాణ రైతు సంఘం- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అధికార బిజెపి అనుబంధ సంఘాలు బి.ఎం.ఎస్ సంఘమ్ తప్ప దేశంలోని ప్రతిపక్ష పార్టీల అనుబంధ సంఘాలు ఐ.ఎన్.టి సీ, - బీఆర్టీయూ, టి.ఎన్యుసి -,సీఐటీయూ , ఐఎఫ్టి యూ తదితర సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సమ్మెకు సంబంధించిన పోస్టరును ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ దేశవ్యాప్త సంఘాల ఆధ్వర్యంలో 2024 ఫిబ్రవరి 16న కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొ ంటు మతతత్వ విధానాలను ప్రకటిద్దామన్నారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు , ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ప్రసాద్, ఏ ఐ టి.యు. సి జిల్లా కార్యదర్శి మోష తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి పాల్గొని ప్రసంగించారు.సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం. రాజు అధ్యక్షతన జరిగింది . అనంతరం పిబ్రవరి 16 న సమ్మె, గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి అర్.ఎస్. రమేష్, సర్యవంశం రాము, ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సిఐటియు జిల్లా కోశాధికారి జి. శారద, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బాబు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో పేదలకు గ్రామీణ ఉపాధి హామీ పథకం అండ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

కోవిడ్ కష్టకాలంలో గ్రామాలలో పేదలకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అండగా నిలిచిందని జిల్లా కలెక్టర్ అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి కలెక్టరేట్లర్ని ప్రజావాణి హాల్లో కేక్ కటింగ్ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోవిడ్ కష్టకాలంలో గ్రామాలలో పేదలకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అండగా నిలిచిందని రూరల్ ట్రాన్స్ఫర్మేషన్ లో ఎంఎన్ ఆర్ఈజీఎస్ ది కీలక పాత్ర అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిఆర్డిఓ సిబ్బందికి 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్ లో నరేగాది కీలకపాత్ర అని ఆయన అన్నారు భవిష్యత్తులో కూడా ఈ స్కీమును ఇలాగే ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డిఆర్డిఓ నరసింహులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి బావిభారత పౌరులు

నవతెలంగాణ వనపర్తి

నేటి బాలలే రేపటి బావిభారత పౌరులని బాలల సంరక్షణ అధికారి కుమార్ యాదమ్మ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రం లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో మహిళ శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల రక్షణ చట్టాలు- హక్కుల పైన అవగాహన కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి కుమారి యాదమ్మ మాట్లాడుతూ చదువుకునే ప్రతి అమ్మాయి అబ్బాయి నేటి బాలలే రేపటి బావిభారత పౌరులు కనుక బాలల హక్కులను కపడేది ప్రతిఒక్కరి బాధ్యత ప్రతిఒక్క తల్లిదండ్రులు పిల్లలను లింగ వివక్షత చూపకుండా సమానంగా పెంచాలన్నారు. సున్నా నుండి 18 సంవత్సరాల లోపు వయసున్న ప్రతి ఒక్కరూ బాలలే అని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో సోషల్ వర్కర్ నరేందర్, కేస్ వర్కర్ రవిరాజు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పాపన్న నాయుడు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 'స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలి'

నవతెలంగాణ- వనపర్తి



కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ వనపర్తి డిడబ్ల్యుఓ కు స్కీమ్ వర్కర్లు సమ్మె నోటీసును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్లను అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం, ఫీల్డ్ అసిస్టెంట్లు, కస్తూర్బ ఎన్.అర్.హెచ్.ఎం లాంటి స్కీమ్ వర్కర్లను చట్టపరమైన కనీస వేత నాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలన్నారు. అంగన్వాడీలకు ఐసిడిఎస్ పనులు తప్ప మిగతా పనులు చేయించ రాదన్నారు. బిఎల్ఓ పేరుతో అంగ న్వాడీలకు పని భారం పెంచుతున్నారని ,వాటిని తగ్గించాలని ఐసిడిఎస్ ను సంస్థగతం చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్తంగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారని తెలిపార్ను. అందులో భాగంగా వనపర్తి జిల్లాలోని వనపర్తి, పెబ్బేరు, ఆత్మకూరు ప్రాజెక్టుల అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు ఇటీవల ప్రమోషన్ పొందిన మినీ టీచర్లు తదితరులంతా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె లోకి వెళ్తున్నా మన్నారు. వనపర్తి డి.డబ్ల్యు.ఓ రామ మహేశ్వర్ రెడ్డి కి, వనపర్తి సిడిపిఓ కార్యాలయంలో సూపర్వైజర్ జ్యోతికి అంగన్వాడీల సమ్మె నోటీసులు అంద జేసినట్లు తెలిపారు. వనపర్తి ప్రాజెక్టు అంగన్వాడీ టీచర్లు, హెల్పార్స్ ,పెబ్బేరు ప్రాజెక్టులోని పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల అంగన్వాడి టీచర్లు హెల్పర్లు ఇటీవల ప్రమోషన్ పొందిన మినీ టీచర్లు, మెయిన్ టీచర్లుగా మారిన వారందరూ జిల్లా కేంద్రానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వనపర్తి జిల్లా గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, తెలంగాణ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి. శారద, జిల్లా కార్యదర్శి బి. నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు జి .జ్యోతి ,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం. రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ,జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్ ,సూర్యవంశం రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తాం.

- రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

నవతెలంగాణ -ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణ కేంద్రంలో శుక్రవారం రాత్రి పాలమూరు న్యాయ యాత్రలో భాగంగా వంశీచంద్‌రెడ్డి ప్రవేశపెట్టిన పాదయాత్ర శుక్రవారం రాత్రి ఆత్మకూరు పట్టణానికి చేరుకున్నది. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీచౌక్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు అన్ని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా మహబూబ్నగర్ రంగారెడ్డి ప్రాజెక్టులకు గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన ఒక ఎకరాకు కూడా నీరు ఇవ్వలేదని ఆయన విమర్శించారు . గత ప్రభుత్వం కేవలం కమిషన్ల కోసమని ప్రాజెక్టులను నిర్మాణాలు ఏర్పాటు చేసిందని ఆయన విమర్శించారు . అదే విధంగా రాష్ట్రంలో పౌరసర శాఖలో వేల కోట్ల రూపాయలు అప్పుగా ఉంచిందని అదేవిధంగా చాలా ఇబ్బందులు పౌరసరఫరా సహకారం ఉంచాలని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి,ఎఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచందర్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి, మరియు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి, టిటిసి కార్యదర్శి రాష్ట్ర గౌడ్ సంఘం చైర్మన్ కే నాగరాజ్ గౌడ్,ఆత్మకూరు మండల అధ్యక్షుడు పరమేష్ ,మాజీ అధ్యక్షులు రహమతుల్లా, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు ,నియోజకవర్గ యువజన సంఘ నాయకులు తులసిరాజు , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడదాం : సీపీఐ(ఎం)



మదనాపురం :కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడదామని సీపీఐ (ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో శుక్రవారం ఆపార్టీ మండల నాయకులు చీర్ల ప్రసాద్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జబ్బార్ మాట్లాడారు.రైతులకు గిట్టుబాటు కల్పించకుండా, కార్మికులకు వివక్ష చూపుతూ దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడాలని వెల్లడించారు. డిమాండ్ల సాధనకు,దేశ అభివృద్ధి ఔనత్యం కోసం ఈ నెల 16వ తేదీన జరిగే గ్రామీణ బందులో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి,మండల కార్యదర్శి వెంకట్రాములు,నాయకులు విష్ణు, వెంకటేష్,చిరంజీవి,నాగరాజు,వార్డ్ సభ్యులు కోటకొండ చెన్నయ్య పాల్గొన్నారు.

## ఆత్మకూర్ సీఐగా శివకుమార్

**ఆత్మకూర్ :** ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా శుక్రవారం పి శివకుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇదివరకు ఈయన గద్వాల జిల్లాలోని డీసీఆర్‌బీ లో విధులు నిర్వహించారు. ఇక్కడికి బదిలీ పై రావడం జరిగింది.ఇదివరకు ఇక్కడ విధులు నిర్వహించిన సిఐ, కె.ఎస్. రత్నం, కొత్తకోటకు బదిలీ అయ్యారు.

## 4న గురుకుల అర్హత ప్రవేశ పరీక్ష

**మదనాపురం :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలలో 2024-2025 సంవత్సరం ప్రవేశానికి గాను దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 4వ తేది ఆదివారం అర్హత ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు మదనాపురం సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపాల్, వనపర్తి జిల్లా గురుకులాల కన్వీనర్ గంభీరం రవీందర్ తెలిపారు.శుక్రవారం మదనాపురం మండల కేంద్రంలో విలేఖరులతో ఆయన మాట్లాడారు.ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష ఉంటుందని వెల్లడించారు.దరఖాస్తు చేసుకున్న వారు ఆన్లైన్ లో హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు గంట లోపే పరీక్షా కేంద్రానికి చేరుకొనేటట్లు తల్లితండ్రులు చొరవ తీసుకోవాలన్నారు.

## స్నేహితుడి స్మారకార్థం అన్నదానం

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సత్యారాజు ఇటీవలే అనారోగ్యానికి గురై మృతి చెందాడు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పట్టణానికి చెందిన మిత్ర బృందం శుక్రవారం జూరాల క్యాంపు క్రీడా మైదానంలో అన్నదానం చేశారు. .ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జి బాలవర్ధన్ ,శ్రీనువాసు ఏఈ, మోహన్ చారి,పెద్దరాములు, వెంకట్రాములు,బిసన్న,కిరణ్ కుమార్ గౌడ్, గోపాలకృష్ణ, అశోక్,కుమార్,రంజిత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటా : చిట్టెం

నవతెలంగాణ -ఆత్మకూరు

మండల పరిధిలోని నియోజకవర్గ కేంద్రం మక్తల్ పట్టణంలో వెంకటేశ్వర కన్వెన్సీ హాల్లో మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశానికి మహబూబ్నగర్ ఎంపీ మన్నే శ్రీనివాసరెడ్డి, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ,మాజీ గిడ్డంగుల శాఖ చైర్మన్ రజనీ సాయి చందు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ సూచించే ఎంపీ అభ్యర్థి ఎవరినైనా సరే ఆ అభ్యర్థిని అందరం కలిసికట్టుగా పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలు ఎవరు అదర్య పడవద్దని ,కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు,వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట సీఐకి సన్మానం

నవతెలంగాణ - వనపర్తి రూరల్

కొత్తకోట సిఐగా నూతనంగా వచ్చినటువంటి రత్నంను మసగిల్ల గ్రామానికి చెందిన శివ యాదవ్ సిఐ ని కలిసి ఆయనకు శాలువా కప్పి పూల బొకేతో కృతజ్ఞతలు తెలిపారు. శివ యాదవ్ మాట్లాడుతూ గతంలో కొత్తకోట సిఐ గా పని చేసినటువంటి శ్రీనివాస్ రెడ్డి నాపై అక్రమ కేసులు పెట్టారని తెలిపారు. ప్రజ లకు న్యాయం చేయడంలో విఫలమయ్యారని తెలిపారు. గతంలో నన్ను చిత్రహింసలకు గురి చేశారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## బాధితులను ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ - వనపర్తి రూరల్

హైదరాబాద్లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వనపర్తి నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలకు చెందిన బాధితులను శుక్రవారం నాడు వనపర్తి ఎమ్మెల్యే తూడిమైగారెడ్డి పరామర్శించారు అనారోగ్యంతో బాధపడుతున్న పెబ్బేరు మండలం సుగురు గ్రామానికి చెందిన కుక్క అన్న పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన నాగమ్మ వనపర్తి మండలం క్రిష్ణగిరి కి చెందిన బాలరాజు ను రోడ్డు ప్రమాదంలో కాళ్లు విరిగిపోయినటువంటి పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన బాలుడు గౌతమ్ను కిడ్నీ సమస్యతో బాధపడుతున్న గణపురం మండలం మేడి బాయ్ తాండకు చెందిన బద్యా ను ఎమ్మెల్యే పరామర్శించారు ఆయన వెంట కిల్లా గణపురం సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
శనివారం | ఫిబ్రవరి 03, 2024 | www.navatelangana.com

## పేదలు ఉపాధి హామీని వినియోగించుకోవాలి

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉపాధి హామీ 18వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పునుంతల మండలం పెద్దాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఉపాధి హామీ కూలీలతో కలిసి మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం పెద్దాపూర్ గ్రామంలో అత్యధికంగా 59మంది కుటుంబాలు వంద రోజులు పూర్తి చేసిన సందర్భంగా ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు ఉల్పర మశన్నకి శాలువా కప్పి సత్కారించారు. అనంతరం ఏపీఓ సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో పేదల పాలిటి పెన్నిధి ఉపాధి హామీ అన్నారు. అందరు కూడా ఇట్టి పనులకు వెళ్లి జీవనోపాధిని కల్పించుకొని ప్రతి ఒక్క కుటుంబం వందరోజులు పూర్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈసీ రవిరాజు, టీఏ ఉమాపతి, పంచాయతీ సెక్రటరీ మహేష్, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు హాజరయ్యారు.

## ఉప ముఖ్యమంత్రితో మంత్రి భేటీ

**కొల్లాపూర్ రూరల్ :** కొల్లాపూర్ ప్రాంతంలో గల పాలమూరు-రంగారెడ్డి భూనిర్వాసితులకు పరిహారం, ఇల్లు మంజూరు చేయాలని లబ్దిదారుల జాబితాను శుక్రవారం ప్రజా భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అందజేశారు. కార్యక్రమంలో యకులు కల్వరాల, నరసింహ, పసుపుల నర్సింహ ఉన్నారు.

## స్టాఫ్ నర్స్ ఉద్యోగం సాధించిన రాచూర్ వాసి

**వెల్దండ :** మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన గోకమళ్ళ సురేఖ ఇటీవల వెలువడిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచి స్టాఫ్ నర్స్‌గా ఎంపికయ్యింది. సురేఖ ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. భర్త రాజు కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే గృహిణిగా ఉంటూ స్టాఫ్ నర్స్ ఉద్యోగం సాధించానని సురేఖ పేర్కొన్నారు.

## పార్టీ మారాలనుకోలేదు : మాజీ ఎమ్మెల్యే



**కందనూలు :** జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ నాకు దైవసామానులు కేసీఆర్‌కు చెప్పకుండా నేను ఏ నిర్ణయం తీసుకోను పార్టీ మారే ఆలోచన నాకు లేదన్నారు. మల్కాజిగిరి పార్లమెంటుకు పోటీ చేయాలని అన్ని పార్టీల వారు అడుగుతున్నారు. ఇదంతా మీడియా సృష్టించిన గ్లోబల్ ప్రచారం మాత్రమే. నేను ఎప్పుడూ ఎక్కడ ఎవరితో పార్టీకి మారతానని ఇప్పటివరకు చెప్పలేదన్నారు. నేను ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్టానంతో మాట్లాడినట్టు రుజువు చేస్తే దేనికైనా సిద్ధమన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి మల్కాజ్గిరిలో పోటీ చేస్తాడని ప్రచారం ఉంది. పార్టీ మారాల్సి వస్తే కేసీఆర్‌కు నా నియోజకవర్గ ప్రజలకు చెప్పకుండా ఎక్కడికి వెళ్ళనన్నారు. కార్యక్రమంలో బైకానీ శ్రీనివాస్‌యాదవ్, నాగం శశిధర్, భాస్కర్ గౌడ్ ఉన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ

**కోడేరు :** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గత కొన్నాళ్లుగా మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రజల సౌకర్యార్థం శుక్రవారం కాంగ్రెస్ నాయకులు కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, జగదీశ్వరరావు, చలపతిరావు, దూరెడ్డి బ్రదర్స్ సురేందర్‌రెడ్డి, రవీందర్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మిద్దె నగేష్, రామకృష్ణ, ఆదిరాజు, చామంతి రాజు, చంద్రయ్య, శరత్, బాలపీరు, తిరుపతయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను తనిఖీ

**బల్మూరు :** మండల పరిధిలోని చెంచుగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలను డీటీడీఓ కమలాకర్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థినిలతో మాట్లాడుతూ నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించా లని కోరారు. అనంతరం ఇటీవల రాష్ట్రస్థాయిలో క్రీడాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంస పత్రాలను ఆయన అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం లింగస్వామి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

## నూతన ఎస్ఐకి సన్మానం

**పెద్దకొత్తపల్లి :** ఇటీవల పెద్దకొత్తపల్లి ఎస్‌ఐగా పదవీ బాధ్యతలు తీసుకున్న సతీష్‌ను శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఎస్ఐని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వీర శ్రీనివాస్‌రెడ్డి, పెద్ద కార్వాముల ఎంపీటీసీ అంజనేయులు, సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ పెరుగు రాజు ఉన్నారు.

## ఎంపీ టికెట్ మాదిగలకు ఇవ్వాలి : ఎంఎస్ఎఫ్

**అచ్చంపేట :** నాగర్‌కర్నూల్ ఎంపీ టికెట్‌ను మాదిగలకు కేటాయించాలని ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి బుక్కపురం మహేష్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో బాబు జగ్జీవన్‌రాం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానం అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకే ఇవ్వాలన్నారు. నియోజకవర్గ పరిధిలో అత్యధికంగా జనాభా కలిగిన మాదిగలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో అత్యధికంగా మాదిగ అభ్యర్థులే విజయం సాధించారన్నారు. చట్టసభల్లో మాదిగలకు ప్రాతినిధ్యం తగ్గేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని, ఈ కుట్రలో మల్లు భట్టి విక్రమార్క, రేవంత్ రెడ్డి, ఢిల్లీలో కొప్పుల రాజు, మల్లికార్జున్ ఖర్గేలు ఉన్నారన్నారు. అందుకు సాక్ష్యంగా వర్ధన్నపేట చొప్పదండి చెన్నూరు, సత్తుపల్లి స్థానాలలో మాదిగలకు కాంగ్రెస్ చేసిన అన్యాయంతో పాటు నిన్న ఎమ్మెల్సీ ఎంపికలో రుజువైందన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యునిగా ఇతరులకు ఇస్తే ఓడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు ఏడెల్లి ఆంజనేయులు, జి.ప్రవీణ్, చంటి, రాజు, మల్లేష్, అనిల్ పాల్గొన్నారు.

## 'దాడి చేసిన వ్యక్తిపై చర్య తీసుకోవాలి'

**తాడూర్ :** దళిత కర్నే రవిపై దాడి చేసిన కృష్ణయ్య గౌడ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మారేడు శివశంకర్ ప్రకటనలో డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఎటిదారుపల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన దళితులపై దాడిని ఖండిస్తూ దళితుడైన కర్నే రవిని అదే గ్రామానికి చెందిన పి.కృష్ణ గౌడ్‌పై చట్టపరంగా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనియెడల అన్ని దళిత సంఘాలను కలుపుకొని ఎటిదారుపల్లి గ్రామాన్ని సందర్శించి కార్యచరణ తీసుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. వెంటనే కృష్ణయ్య గౌడుపై చర్య తీసుకోవాలని లేదంటే ఎస్పీ కార్యాలయానికి ఎట్టిదారుపల్లి నుంచి దళితులతో కలిసి పాదయాత్ర నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇకనైనా మిగతా గ్రామాలలో దళితులు వివక్షకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల మీద, ప్రజల మీద ఉందన్నారు.

## పార్టీకి కార్యకర్తలే కథానాయకులు : మాజీ ఎమ్మెల్యే

**కందనూలు :** బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే కథానాయకులని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన తెలకపల్లి, నాగర్‌కర్నూల్ రూరల్ మండలాల నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్, పార్టీ నాయకులు నాగం శశిధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు కార్యకర్తలే కథానాయకులు, కార్యకర్తల వల్లే ఇన్నేళ్ళుగా పార్టీ బలంగా ఉందన్నారు. కేసీఆర్‌పై ప్రజల్లో సానుభూతి వెల్లువలా ఉందని, ఈ పరిస్థితిని పార్లమెంటు ఎన్నికల్లో సానుకూలంగా మలచుకోవాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేక కారణాలు ఉన్నాయని, కేవలం 5వేల ఓట్లతో దాదాపు 20మంది ఎమ్మెల్యేలు ఓడిపోయారన్నారు. రాబోయే రోజుల్లో పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్ళీ మన పార్టీ సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణికి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి పరామర్శ

**కందనూలు :** పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రక్తహీనతతో బాధపడుతూ చికిత్స పొందుతున్న చెంచు గర్భిణీ బయ్యమ్మను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్ ఆదేశాల మేరకు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవికుమార్ నాయక్ పరామర్శించి అక్కడి వైద్యులతో బయ్యమ్మ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, గర్భిణీ బయ్యమ్మ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ రక్తం తక్కువగా ఉన్నందున రెడ్‌క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ వారి సహకారంతో 2యూనిట్ల ప్యాకెట్ సెల్ రక్తాన్ని ఎక్కించామని, ఆరోగ్యవంతమైన పిల్లల కోసం రక్తహీనత లేకుండా వైద్యుల సూచనల మేరకు అవసరమైన మాత్రలను వేసుకోవాలని సూచించారు. బయ్యమ్మ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట నిరంజన్, కుమార్ ఉన్నారు.

## 4న 'పద్మ శ్రీ' పురస్కార విజేతలకు సన్మానం

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్



ప్రతిష్టాత్మక పద్మ విభూషణ్, పద్మ శ్రీ పురస్కారాలకు ఎంపికైన విజేతలకు ఫిబ్రవరి 4న రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సత్కరించాలని నిర్ణయించింది. ఆదివారం శిల్పకళా వేదికలో నిర్వహించే ఈ కార్యక్రమానికి రావాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రముఖ సినీ నటుడు చిరంజీవిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున శుక్రవారం పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆహ్వానించారు. పద్మ విభూషణ్ అవార్డుకు ఎంపికైన సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్యనాయుడుని ఆయన నివాసంలో, అన్నపూర్ణ స్టూడియోస్‌లో చిరంజీవిని మంత్రి జూపల్లి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

# సీఎం పాలనపై ఆశలు

స్వతంత్రం వచ్చి 75ఏళ్ల అయినా, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లపాటు రెండు టర్మలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ పేరుతో అధికారాన్ని చేపట్టి సొంత ఇంటి కల నిర్మాణం కనీసం మండలంలో ఒక్క పునాదికి నోచుకోకుండానే శాసనసభ ఎన్నికల ముందు గృహలక్ష్మి పథకం కింద మూడు లక్షలు అని ప్రారంభించి తహసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రజలను తిప్పి ఇప్పుడే ఇస్తున్నాం అన్నట్లుగా పబ్బం గడుపుతూ వచ్చారు. ఈ పథకంపై అనుమానం వ్యక్తం చేస్తున్న ప్రజలు నమ్మశక్యంగా లేదని భావించి బంగారు తెలంగాణ ఎక్కడా అనీ ప్రశ్నించి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది రోజులలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ గ్రామాన దరఖాస్తులు స్వీకరించగా ఇందిరమ్మ ఇల్లు సహాయం కోరుతూ మండల ప్రజల నుండి అధికారులకు వచ్చిన దరఖాస్తులు మొత్తం 8,446, సీఎం సొంత నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు ఉన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఇల్లు నిర్మించుకోలేని పెద కుటుంబాలను అర్హులుగా గుర్తించి ఆదుకోవాలని ప్రజలు, ప్రజాసంఘాలు కోరుకుంటున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం పట్ల అభివృద్ధి పథంలో ముందుకెళ్తామని ధీమతో ఉన్నామని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ - ఉప్పునుంతల

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలంలో 27 గ్రామాలు ఉండగా గత ప్రభుత్వం బంగారు తెలంగాణ, డబుల్ బెడ్‌రూమ్ పేరుతో ప్రజలను నమ్మించి ముట్టేట ముంచి దళిత బంధు పేరుతో అసలైన లబ్ధిదారులను గుర్తించకుండా ఎమ్మెల్యే అనుచరులు ఆర్థికంగా ఉన్నవారికి ఈ దళిత బంధు స్కీము వర్తించిందని అసలైన పేదలకు దక్కకుండా పోయింది. 2024 ఎలక్షన్ల ముందు ఎన్నికల స్టంట్ గా మరొకసారి గృహలక్ష్మి పేరుతో హడావిడి చేస్తూ మండల కార్యాలయాల చుట్టూ మీసేవ సెంటర్ల చుట్టూ ప్రజలను తిప్పుతూ గందరగోళానికి తెరలేపి వచ్చే వచ్చే ఇస్తాం అన్నట్లు ప్రజలను ప్రలోభాలకు గురిచేసి వికృత శ్రేష్టలకు ఒడిగట్టారు. ఎలక్షన్ కమిషనర్ ఎన్నికల కోడ్ అమల్లోకి తెస్తూ ఉత్తర్వులు జారీ చేయగా గృహలక్ష్మి పథకానికి బ్రేక్ పడింది. ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కొరకు



ప్రజలు తమ ఓటు హక్కుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారు. మండల పేద ప్రజలు సీఎం సొంత నియోజకవర్గం పట్ల ఆశాభావంతో గంపెడు ఆశలతో అభిప్రాయం వ్యక్తం చేస్తున్నామని ఉప్పునుంతల మండలం తాడూరు గ్రామంలో పూరిగుడిసెలో జీవనం కొనసాగిస్తున్న ఒగ్గు అలివేల తన నివాసం ఇంటి ముందు అభిప్రాయం వ్యక్తం చేశారు.

### మాకు ఇళ్లు ఇయ్యాలే...



మాకు సొంతిల్లు లేదు. రెండుసార్లు కేసీఆర్‌కు ఓట్లు వేసి గెలిపించుకున్నాం. ఇంతకుముందు ఎమ్మెల్యే పట్టించుకోలే. రోడ్ పక్కల, గ్రామపంచాయతీ ముందే ఉన్న పూరీ గుడిసె ఉన్నా పాలకులు, అధికారులు పట్టించుకోలే. వాన వస్తే కురుస్తది. నాకు ఇద్దరు పిల్లలు పెళ్లి ఈడుకొచ్చిండ్రు. ఎట్లా బతకాలో ఏమి చేయాలో తెల్వదు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ఇండ్లు లేని వాళ్లకు ఇండ్లు ఇస్తా అన్నాడు. ఇస్తే ఇల్లు కట్టుకొని కూలినాలి చేసుకుని బతుకుతాం.

– ఒగ్గు అలివేల, తాడూరు గ్రామస్తురాలు

### ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి..



ప్రతి మనిషికి నివసించడానికి ఇల్లు చాలా ముఖ్యం ఇల్లు నిర్మించుకోలేని పేద ప్రజల పట్ల ప్రభుత్వం స్పందించి నిజమైన లబ్ధిదారులను ప్రభుత్వం గుర్తించి ఇంటి నిర్మాణం కొరకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రూ.5లక్షల మంజూరు చేయాలి.

– ఎస్.మల్లేష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి

# 12న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

నవతెలంగాణ- కందనూలు

ఫిబ్రవరి 12న జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా కె.సుధాకర్ లాల్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లాలోనీ అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణా అధికారులకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జాతీయ నులిపురుగుల దినో త్సవం ఫిబ్రవరి 12న అల్బెండజోల్ మాత్రలను వేయించాలని, ఆరోజు మిగిలిపో యిన వారికి మాప్‌అప్ డే ఫిబ్రవరి19న మాత్రలు వేయించాలని సూచించారు. 1 నుండి 2సంవత్సరాల లోపు వయస్సు నిండిన చిన్నారులకు 400ఎంజీ టాబ్లెట్ సగం మాత్రను స్పూన్‌తో నీళ్లతో కలిపి వేయాలన్నారు. 2 సంవత్సారాలు నిండిన వారి నుండి 19 సంవత్సరాల వయస్సు విద్యార్థులకు అల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలను నమిలి మింగేల చూడాలన్నారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పంపిణీ చేయాలన్నా రు.



ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ముఖ్యంగా తల్లిదండ్రులు, అంగన్వాడి టీచర్లు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అపరిశుభ్రతతో, ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే నులిపురుగులు వ్యాపిస్తాయని, కలుషిత ఆహారం, ఈగలు వాలిన తినుబండారాలు, దుమ్ము, ధూళి పడిన పదార్థాలు తినడం వల్ల, బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన ద్వారా, కాళ్ళకు చెప్పులు లేకుండా మరుగుదొడ్డికి వెళ్లడం ద్వారా, ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, వంట సరుకులు, శుభ్రమైన నీటితో కడగకపోవడం వల్ల వ్యాప్తి చెందుతాయన్నారు. ఇసుకలో చెప్పులు లేకుండా నడవడం, మురికి నీరుకి దగ్గర్లో ఉండటం, ఇన్ఫెక్షన్ ఉన్న ఆహారం తినడం, అపరిశుభ్ర పానీయాలు తాగడం వంటి వాటి వలన కూడా ఇవి సోకుతాయన్నారు. ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం వల్ల పిల్లలు అందులో ఆడుకోవడంతో అందులోని నులి పురుగులు వాటి లార్వాలు జీర్ణకోశంలోనికి ప్రవేశించి వ్యాప్తి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవికుమార్ నాయక్, ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డా.కృష్ణ మోహన్, డీపీఓ రెనాయ్య, డా.ప్రవళిక, ప్రమీల, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

# రవాణా అధికారికి సమ్మె నోటీసు



నవ తెలంగాణ- కందనూలు

మన రాష్ట్రంలో రవాణా రంగ కార్మికులు కూడా సమ్మెలో భాగస్వా మ్యం కావాలని, తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కురుమూర్తి, ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల పట్ల అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు ఐక్య వేదిక ఈనెల 16న అఖిల భారత సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ పాటించాలని కోరుతూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా రవాణా అధికారి ఎర్రిస్వామికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16న దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంధు రవాణా రంగ కార్మికులకు వర్తించే డిమాండ్స్ ఉన్నాయన్నారు. ప్రధానంగా రవాణా కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, హిట్ అండ్ రన్ (106)(1)(2)రద్దు చేయాలనీ, ఎంవి యాక్ట్ 2019 చట్ట సవరణ చేయాలన్నారు. ప్రభుత్వమే ఆన్లైన్ యాప్ తీసుకురావాలనీ, మూడు నెలలపాటు ఆటోల మీద ఈఎంఐ మారుటోరియం ప్రకటించాలనీ, ప్రమాద భీమా రూ.5లక్షలు, ఆరోగ్య శ్రీ విధాన పరిరక్షణ ఉచిత వైద్యం మొత్తం రవాణా రంగా కార్మికులకు వర్తింపజేయాలన్నా రు. ఆటో డ్రైవర్ల ఇన్సూరెన్స్ ప్రభుత్వం భరించాలని, మహిళలకు ఉచితం ఫ్రీ బస్సు ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు గీతా, నేత, బీడీ కార్మికులకు ఇస్తున్నట్లు డ్రైవర్స్‌కి జీవన భృతి నెలకు రూ.4,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు కేరళ రాష్ట్రంలో అమలు చేస్తున్న సహారీ యాప్ తెలంగాణలో అమలు చేయాలనే డిమాండ్లతో దేశవ్యాప్త సమ్మె పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో రవాణా రంగ కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. కార్యక్రమం లో రవాణా శాఖ అధికారి నవీన్ కుమార్, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ నాయకులు కురుమయ్య, సుబ్బయ్య, అంజి, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీస్..

**కల్వకుర్తి :** కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనేందుకు కల్వకుర్తి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్‌కు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. స్థానిక సంస్థలలో భాగమైన మునిసిపాలిటీలను రద్దుచేసి మున్సిపల్ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక వివాదాల చట్టం 1947 సెక్షన్ 22 సబ్ సెక్షన్ ఒకటి ప్రకారం కార్మికులకు న్యాయం చేయాలన్నారు. ప్రమాదంలో కార్మికులు మరణిస్తే రూ.25లక్షలు అందే విధంగా ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల దహన సంస్కారానికి రూ.30వేలు ఇవ్వాలన్నారు. 8గంటల పని దినాలతో పాటు పండుగ సెలవులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్లేష్, ఎగ్బాల్, బాలకృష్ణ, దయాకర్, గౌస్, వెంకన్న, రమేష్ శ్రీకాంత్, శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లకు ఘన సన్మానం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

సర్పంచ్ పదవి అనేది విరమణ మాత్రమేనని ప్రజాసేవకు ఆటంకం కాదని మాజీ సర్పంచ్ అదెర్ల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. జనవరి 31న గ్రామ సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు పదవి విరమణ కావడంతో స్థానిక గ్రామపంచాయతీ సెక్రెటరీ నాగేషు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తుల ఆధ్వర్యంలో సర్పంచ్ సర్పంచ్ అదెర్ల వెంకటేశ్వర్ రెడ్డిని, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో కప్పి పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శశికళ శివశంకర్, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, సర్పంచ్ మశన్న, వార్డు సభ్యులు గడ్డి గోపుల ఎల్లయ్య, రాగుల శ్రీనివాస్ రెడ్డి, మహేష్ ఆచారి, మల్లేష్ గౌడ్, నాగరాజు, కాంగ్రెస్ నాయకులు తగిలి బాలస్వామి, వెంకటయ గౌడు, సింగోటి గౌడ్, కో-ఆప్షన్ నెంబర్ మల్లయ్య కరుణాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

**వంగూరు :** మండలంలోని పోతారెడ్డిపల్లి, సర్వారెడ్డిపల్లి తండా, పోల్కంపల్లి గ్రామ పంచాయతీలో ఐదేండ్లు పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ



పంచాయతీ సభ్యులు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుకు ఘనంగా గ్రామ ప్రజలు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చిలుక శ్రీనివాస్‌రెడ్డి, చెన్నయ్య, సూర్య, బుజ్జి నాయక్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీడీవో విజయభా స్కర్, పంచాయతీరాజ్ ఏఈ మణిపాల్ నాయక్, ఉపాధ్యాయులు చిన్నయ్య, పుల్లయ్య యాదవ్, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

**తిమ్మాజిపేట :** ప్రజాసేనలో ఉండే ప్రజా ప్రతినిధులకు రాజకీయ నాయకులకు పదవి విరమణ అనేది తాత్కాలిక విరామం మాత్రమేనని ప్రజాసేన నిరంతరం ఉండాలని ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఎంపీ డీవో ఆధ్వర్యంలో పదవి కాలం ముగిసిన సర్పంచులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లీలావతి, మాజీ సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**ఊరుకొండ :** మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామ సర్పంచ్ పదవి ముగించడంతో ఆ గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులతో నాలుగు సార్లు ఉత్తమ అవార్డు అందుకున్న గ్రామ సర్పంచ్ వీరెడ్డి పర్వత్ రెడ్డికి, 5వ వార్డ్ నెంబర్ దార





రాధాకృష్ణని నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు కుడుముల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కుడుముల శ్రీకాంత్ రెడ్డి, జడ్చర్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రెటరీ దార బంగారయ్య, కాంగ్రెస్ నాయకులు నిరేటి ఆంజనేయులు, శివకుమార్ యాదవ్, రాఘవేంద్ర గౌడ్, వెంకట్, నారాయణ, కె.నాగరాజు యాదవ్, డీ.బంగారు, దార ప్రవీ ణ్, నితీష్ గౌడ్, కె.విష్ణు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ- అచ్చంపేట

ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో సర్పంచుల పదవీకాలం ముగింది.




అన్ని గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిందన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలను టాయిలెట్లు, త్రాగునీరుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉపాధి చట్టం ప్రకారం కూలీలకు 15రోజులకు డబ్బులు చెల్లించాలని నిబంధనలు ఉన్న ప్పటికీ అమలు కావడం లేదన్నారు. మనఊరు-మనబడి ప్రణాళికలో వచ్చిన నిధులు, ఖర్చైన నిధుల వివరాలను మండల విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన కరెంట్‌ను సరఫరా చేయాలన్నారు. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లో టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు పనులు చేయకపోతే వారికి నోటీసులు ఇచ్చి ఇతరులకు పనులు చేసే అవకాశం కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని గుర్తు చేశారు. అనంతరం సర్పంచుల కాలం ఐదేళ్లు ముగి యడంతో అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లను శాలువాతో సన్మానించారు. సమావేశంలో ఎంపీపీ శాంతాబాయి, ఎంపీడీవో సుదర్శన్ గౌడ్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## కత్తెర పురుగు నివారణకు చర్యలు

**తాడూర్ :** మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి సాయి రమేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అంతారం గ్రామంలో ఎల్లయ్య అనే రైతు మొక్కజొన్న పంటను పరిశీలించారు. అనంతరం మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించి వాటి నివారణ చర్యలు తీసుకోవాలని రైతుకి తెలిపారు. అలాగే సాయంత్రం వేళలో ఎమ్మమెక్టిన్ బెంజొయేట్ అనే మందును 100 గ్రాములు 200 లీటర్లు నీళ్లలో కలిపి పిచికారి చేయమని రైతుకి సూచించారు. కలుపు గురించి కూడా రైతుకి సూచించారు. కలుపు వల్ల దిగుబడి చాలా మేరకు తగ్గుతుందని, వెంటనే కలుపు మందు పిచికారి చేయాలన్నారు. కలుపు మందు పిచికారి చేయకముందు కచ్చితంగా పదును ఉంచుకోవాలని పదును లేకుంటే ఈ కలుపు మందుని కొట్టరాదన్నారు. కలుపు మందులు టింజర్ సెంప్ర లేదా లాడిస్ అనే కలపు మందులు పిచికారి చేయమని రైతుకు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారితో పాటు ఏఈఓ ఫాయాజ్, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
జోగులాంబ-గద్వాల
శనివారం ఫిబ్రవరి 3, 2024 www.navatelangana.com

## మధ్యాహ్న భోజనానికి పరిశీలించిన ఎంపీపీ



గట్టు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీపీ విజయకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతిరోజు మెను ప్రకారంగా భోజనం వడ్డించాలని వంట ఏజెన్సీకి సూచించారు. అంతేకాకుండా మీ పైన చాలా ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. అలా కాకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## ప్రత్యేకాధికారులుగా బాధ్యతలతంతంతంతంత స్వీకరణ



మరికల్ : మండల, గ్రామాల సర్పంచుల పదవీకాలం ముగియడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ప్రత్యేక అధికారులను నియమించిన సంగతి తెలిసిందే. శుక్రవారం మండలంలోని అప్పంపల్లి, పూసల్పాడు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఆర్ఐ శ్రీశైలం, సుధాకర్ రెడ్డి, గోపాల్ రావు, మండలంలోని పలు గ్రామాలలో అధికారులు బాధ్యతలు చేపట్టారు. అప్పంపల్లి గ్రామంలో శ్రీశైలం, నర్సరీని సందర్శించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ గ్రామ పారిశుద్ధ కార్మికులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, గ్రామంలో ఎక్కడ కూడా చెత్త నిల్వ ఉండకుండా, మురుగు కాలువలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, గ్రామంలో వీధి లైట్లు ఎప్పటికప్పుడు పడేటట్టు చూడాలని, నర్సరీలో గల మొక్కలకు రోజువారీగా నీరు పోయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ

## లక్ష్యసాధనలో విశ్రమించవద్దు : కలెక్టర్



జోగులాంబ గద్వాల : లక్ష్యసాధనలో విశ్రమించవద్దు అని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ పేర్కొన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రారంభమై 19 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సమీకృత కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. లక్ష సాధనలో విశ్రమించకూడదని, ఉపాధి హామీ పథకంలో లక్ష్యాలు సాధించడానికి సిబ్బంది మరింత కష్టపడాలని సూచించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేస్తూ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు ఉపాధి హామీ పథకంలో అత్యధిక పని దినములు చేసిన గద్వాల మండలంకు చెందిన దుబ్బన్న, గోపాల్, రాజును శాలువతో కలెక్టర్ సన్మానించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో సలహాలు, సూచనలు ఇస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్‌ను సిబ్బంది శాలువాతో సన్మానించారు. సిబ్బంది సహకారంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తామని డీఆర్‌డీఓ ఉమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కాంతమ్మ, అదనపుడీఆర్‌డీ ఓ నాగేంద్ర, డీపీఓశ్యామ్ సుందర్,ఏఓ సిద్దయ్య ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీల ప్రక్రియ ప్రారంభించాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కే. జంగయ్య



జోగులాంబ గద్వాల : అర్థాంతరంగా నిలిచిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు గల న్యాయపరమైన ఆటంకాలను తొలగించి ప్రక్రియను తిరిగి ప్రారంభించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షుడు కే. జంగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో కే. తిప్పన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ మెగా డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని, డీఈఓ, డిప్యూటీ ఈఓ, ఎంఈఓ ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.చావ రవి మాట్లాడుతూ బకాయి ఉన్న 3 డీఎలు విడుదల చేయాలని, జీఓ 317తో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు, స్పౌజ్ లకు న్యాయం చేయాలని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, కేజీబీవీ, గురుకుల, మోడల్ స్కూల్, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ విస్తృత సమావేశం ఫిబ్ర వరి 18 న గద్వాలలో జరపాలని తీర్మానించారు. కార్యక్రమంలో పధాన కార్యదర్శి చావరవి, రాష్ట్ర కార్యదర్శి రవిప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్య దర్శి మునగాల గోపాల్, ఉపాధ్యక్షుడు రమేష్, కోశాధికారి చక్రధర్, కార్యద ర్శులురమణ, చంద్రకాంత్, తిలక్, రాజశేఖర్, తిమ్మప్ప, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర చెక్‌పోస్టులో.. అక్రమ వసూళ్లు

- చెక్ పోస్టుపై నిఘా కరువు
- ఒక్కో వాహనం నుంచి వసూళ్లు
- చెక్ పోస్టులో నిద్రపోతున్న నిఘా నేత్రం



ధరూర్ : జోగుళాంబ గద్వాల జిల్లాలోని తెలంగాణ కర్ణాటక సరిహద్దు చెక్ పోస్టులో అధికారులు అక్రమ వసూళ్లకు తెరలేపారు. వాహనదారుల నుంచి ముక్కు పిండి మా మూళ్లు వసూళ్లు చేస్తున్నారు. తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల మధ్య రాకపోకలు సాగించే వాహనాలు అక్రమ రవాణ అడ్డుకట్ట కోసం కేటీదొడ్డి మండలం నందిన్నె వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద సివిల్, ఎక్సైజ్, తదితర శాఖల అధికారులు విధులు నిర్వహిస్తుండగా ఎక్కువ గా ఎక్సైజ్ అధికారులు డ్యూటీలు నిర్వహి స్తున్నారు. రోడ్డు మార్గంలో జరిగే అక్రమ రవాణాకు చెక్ పెట్టడానికి ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్‌పోస్టు అక్రమాలకు కేరాఫ్‌గా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాసులిస్తే అధికారులు వాహనాలు వదులతున్నారని వాహనదారులే పేర్కొం టుండటం గమనార్హం. అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టు మీదుగా వెళ్లుతున్న లారీలు, డీసీఎం, టిప్పర్‌లు, ట్రాక్టర్, బొలేరో, తదితర వాహనాదారుల నుంచి చెక్ పోస్టు అధికారులు ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారని, ఒక్కో వాహనం నుంచి రూ.100-300వరకు వసూళ్లు చేస్తున్నట్లు, డ్యాకుమెంట్‌లు అన్నీ సక్రమంగా ఉన్న చెక్ పోస్టు అధికారులు మాముళ్ల కోసం వేధిస్తున్నారని వాపోతున్నారు. చెక్ పోస్టులో కర్ణాటక మద్యం, గుడుంబా, ఇతర నిషేధిత పదార్థాల అక్రమ రవాణ అడ్డుకట్ట కోసం కృషి చేయాల్సిన అధికారులు మాముళ్లకు అలవాటు పడ్డారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. రాయచూరు, హైదరాబాద్ జాతీయ రహదారి 167 పై నిర్మిస్తున్న కృష్ణానదీ పై ఉన్న బ్రిడ్జీ నిర్మాణం మరమ్మతుల కారణంగా రహదారి మూసి వేయడంతో వాహనాల రాకపోకలు గద్వాల మీదుగా కొనసాగుతున్నాయి. దీంతో అధికారుల అక్రమాలకు అంతులేకుండా పోయిందని, మాముళ్లకు అలవాటు పడ్డా వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు.

## సబ్సిడీపై యూరియా అందజేత

కోస్గి : గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయదారులకు ప్రాథమిక వ్యవసాయ సహకార కార్యాలయంలో యూరియాను పంపిణీ చేయనున్నామని డీసీసీబీ డైరెక్టర్, పీఎసీఎస్ అధ్యక్షులు తూమ్ భీమ్ రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. రూ.267 రూపాయలకు 45 కిలోల యూరియా బస్తా అందజేయనున్నామని తెలిపారు. ఆసక్తి రైతులు పట్టా పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను తీసుకురావాలని కోరారు.

# సార్వత్రిక సమ్మెకు మద్దతుగా సంతకాల సేకరణ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామాలలో సంతకాల సేకరణ చేసి గద్వాల పట్టణంలో మున్సిపల్ చైర్మన్ కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నర్సింహా మాట్లాడుతూ సమ్మెకు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహిస్తూ సమ్మెకు మద్దతుగా సంతకాల కార్యక్రమాన్ని చేపడుతున్నామని, జిల్లా కేంద్రంలో 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రజలు , కార్మికులు , రైతులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. దశాబ్దాల నుంచి వివిధ రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయకుండా వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారితో వేట్టి చాకిరి చేయించుకోవడమే గాక వారిని శ్రమదోపిడీ చేసి కనీస వేతనాలు ఇవ్వకుండా ఉద్యోగ భద్రత కల్పించ కుండా వా రిని వేధించడం సరి కాదన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వివిధ రకాల స్కీం లలో పనిచేసే ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులు, ప్రజలు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రచార సంతకాల సేకరణ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ , బాలు , విష్ణు,రాజేష్,వెంకటన్న,కిరణ్,రాజుతదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి

ఉండవల్లి : ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి శివప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని బొంకూరు ప్రాథమిక పాఠశాల ,ఉన్నత పాఠశాలను పరిశీలించి అక్కడ విద్య అభివృద్ధి ఎలా కొనసాగుతుందని విద్యార్థుల ద్వారా చదివి వినిపించారు. విద్యార్థులు ధారాళంగా చదివినట్లు వారు తెలిపారు. ఉన్నత పాఠశాలలోనే పదో తరగతి విద్యార్థులకు ఉత్తీర్ణత శాతం పెంపొందించేందుకు అదనపు తరగతులు నిర్వహించి పరీక్షలకు సిద్ధం చేస్తున్నట్లు వారు తెలిపారు. మన ఊరు.. మనబడి పనులు పూర్తయినట్లు విద్యార్థులకు డైనింగ్ హాల్ లో ప్రహరీ గోడ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. విద్యాభి వృద్ధికి అన్ని వసతులు సౌకర్యాలు ప్రభుత్వం కల్పిం చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా



పాఠశాలలోని హెచ్ఎంలు మద్దిలేటి , కామేశ్వరమ్మ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఘనంగా ఉపాధి పథకం వార్షికోత్సవం..**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం 19వ వార్షికోత్సవ వేడుకలను ఉపాధి కూలీల మధ్యన జోగులమ్మ గద్వాల జిల్లా డీఆర్డీఏ పీడీ నాగేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా



నిర్వహించారు. ప్రకృతి సౌందర్యానికి మొక్కలు ఎంతో ఉపయోగపడతాయని, మండలంలోని బస్సాపురం గ్రామంలోని నర్సరీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజిరెడ్డి , ఏపీవో విజయ శంకర్ , ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు , టెక్నికల్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : ఎంపీపీ



గట్టు : విద్యార్థుల ముఖాముఖీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభిప్రాయాలను ఎంపీపీ విజయకుమార్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలల్లో బోధించిన ఇంటికి వెళ్లిన తర్వాత విద్యార్థులకు మీ యొక్క తల్లిదండ్రులు అడుగుతున్నారని అని ఆరా తీశారు. ఇండ్ల దగ్గర ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు ఉన్నావో లేదో అని కూడా విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఉపాధ్యాయులు పాఠశాలలో నెల కొన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు .అనంతరం ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా పాఠశాలను శుభ్రంగా ఉంచుకో వాలన్నారు. వినయం విజ్ఞానం విజయం ఉంటేనే ఏదన్నా సాధించవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ పాటించాలని అన్నారు. పాఠశాల అభివృద్ధి అన్ని రంగాలకు చదువు అన్ని రంగాలలో ముందుకు తీసుకు వెళుతుందని అన్నారు. 100కు వందంశాతం సాధించాలంటే కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని ప్రతి పాఠశాలను ఒక నివేదిక తయారు చేసి అందజేస్తానని తెలిపారు. విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు పంపవలసిన బాధ్యత విద్యార్థి తల్లిదండ్రులపై ఉంటుందని అన్నారు. అంతే కాకుండా గట్టు మండలం పై విద్య ప్రత్యేక దృష్టి పెట్టి ఇక్కడి సమస్యలను ఒక కమ్యూనికేషన్‌లో తీసుకువెళ్లాలని సూచించారు. పదో తరగతి పరీక్షలకు కొన్ని రోజులు మాత్రమే సమయం ఉందని, తెలిపారు. పదికి పది పాయింట్లు తీసుకువస్తే స్థానిక ఎంపీటీసీ ఎస్ రాము, ఎంపీపీ చెరో రూ.5016 చొప్పున మొత్తం పదివేలను అందజేస్తామన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉంటుందని అన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డు , ఇంకుడు గుంతలు కట్టించవలసిన బాధ్యత విద్యార్థులపైనే ఉంటుందని అన్నారు. బాల్యవివాహాలు జరిగితే వన్ జీరో నైన్ ఎయిట్‌కు ఫోన్ చేయాలని విద్యార్థులకు సూచించారు. పిల్లలు చదివి ఒక ఐఏఎస్ , ఐపీఎస్ ,ఇంజినీర్, డాక్టర్ ఇలా ఏదో ఒక రంగంలో స్థిరపడాలని సూచించారు. అప్పుడే పాఠశాలకు, విద్యార్థి తల్లిదండ్రులకు, గురువులకు, మండలం, జిల్లాకు మంచి పేరు వస్తుందని అన్నారు. అనంతరం ఉపాధ్యా యులు ఎంపీపీని ఘనంగా పూలమాల, శాలువాతో సన్మానించారు. 10వ తరగతి బోర్డ్ ఎగ్జామ్స్‌కి సంబంధించిన మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఓబులేష్, మధుసూదన్ రెడ్డి , బసవరాజ్ , తారాపురం మాజీ సర్పంచ్ నల్లన్న గౌడ్ , విద్య కమిటీ చైర్మన్ , విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నీలహళ్లిలో జంగిల్ సాబ్ ఉర్సు

ధరూరు : మండలంలోని నీలహళ్లి గ్రామంలో జంగిల్ సాబ్ ఉర్సు సందర్భంగా గురువారం రాత్రి 9 గంటల గంటల సమయంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలహళ్లి గ్రామ నాయకులు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ కి స్వాగతం పలికి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామ నాయకులు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్‌ని శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ , నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. బండ్ల సాయి సాకేత్ రెడ్డి విచ్చేసిన శుభ సందర్భంగా బిజ్వారం తిరుమలేష్ సభాధ్యక్షత వహించి ఈ కార్యక్రమం విజయవంతం చేసిన సందర్భంగా గ్రామ వార్డు మెంబర్ జగన్, గ్రామస్తులు బిజ్వారం తిరుమలేష్‌ను శాలువాతో సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,



ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు కార్యదర్శి రాము, గ్రామ నాయకులు అధ్యక్షుడు జగదీష్, పెద్ద ఇస్మాయిల్, మాజీ సర్పంచ్ ఇస్మాయిల్ , మల్లేష్, వీరన్న, రామంజి, జయప్ప, విజయ్, నరసింహులు, రంగప్ప,మల్దకల్ మండల ఉపాధ్యక్షుడు ప్రేమ రాజ్, దొడ్డన్న, అంజి ,ఆంజనేయులు మనీ, ఎంపీటీసీ సరోజ ఈరన్న, ఆలయం కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్స్ నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, ఉపసర్పంచ్ రంగస్వామి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమంతు కృష్ణ , వెంకటేష్, వీరేష్, రాజు , చిన్న, కార్యకర్తలు, గద్వాల పట్టణ వార్డు కౌన్సిలర్‌లు నాగిరెడ్డి, నరహరి శ్రీనివాస్ లు, పాగుంట దేవాలయ చైర్మన్ నాగర్ దొడ్డి వెంకట్రామిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోవింద్ ,బీ ఆర్ ఎస్ నాయకులు చింతలపేట ధర్మనాయుడు, గ్రామ ఉపసర్పంచ్, ఎంపీటీసీ, గ్రామస్తులు పాల్గొన్నారు.





## శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు

- ఎస్పీ రితిరాజ్



జోగులాంబ గద్వాల : జిల్లా లో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రాపర్టీ నేరాల ఛేదనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు.

భద్రతా నిఘా కోసం గతం లో జిల్లా కేంద్రంలోనీ 170 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం జరిగిందని, అందులో ఇతరాత్ర కారణాల వల్ల పని చేయని 102 సీసీ కెమెరాలను ప్రత్యేక బృందంను రప్పించి తిరిగి పునరుద్ధరించడం జరిగిందని అన్నారు. జిల్లా కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా 547 సీసీ కెమెరాలు పని చేస్తున్నాయని, ఈ సీసీ కెమేరాలు అన్ని కూడ కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేసి లా అండ్ ఆర్డర్ ను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రాపర్టీ సంబంధిత నేరాల కేసులను ఛేదించేందుకు ఈ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అలాగే ప్రజలు స్వచందంగా ముందుకు తమ కాలనీలలో, అపార్ట్మెంట్‌లలో, మాల్స్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలని కోరారు. నేను సైతం కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసిన సీసీ కెమేరాలు కూడా ప్రజల విన్నపం మేరకు పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయటం జరుగుతుందని తెలిపారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించండి



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలో రైతు వేదిక నుంచి దళితవాడలో చర్చి వరకు ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని కోరుతూ మాచర్ల ప్రజలు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యంలో ఏపీవో మహేష్‌కి వినతి పత్రం అందజేశారు. ఉపాధి హామీ పనులు చేసిన వాటికి పేమెంట్ ఇవ్వాలని, సరైన పనిముట్లు అందజేయాలని, ఒక కుటుంబం పరంగా కాకుండా వ్యక్తి పరంగా ఉపాధి పథకంలో 200 రోజులు పని చేసుకోవడానికి జాబ్ కార్డు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీల డబ్బులు 15 రోజుల్లో పై అకౌంట్లో డబ్బులు జమ చేయాలని, పని వద్ద సౌకర్యాలు నిమిత్తం నీరు నీడ ఆయా ప్రథమ చికిత్స సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఒక వ్యక్తికి రోజు రూ.850 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పనిచేస్తున్న సమయంలో కూలీలకు ప్రమాదవశాత్తు ప్రమాదం సంభవిస్తే ఆ కుటుంబానికి తక్షణమే రూ.50 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోని ఉండవల్లి మండలం వెంకటేష్ , జోగులాంబ గద్వాల జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి లావణ్య , జిల్లా కోఆర్డినేటర్ నర్సింహులు, కేశమ్మ, లక్ష్మి , లలిత , సరోజ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పథకం వార్షికోత్సవం

గట్టు మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 19వ వార్షికోత్సవ నిర్వహించారు . గత 19 సంవత్సరాల నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా దేశంలో చాలామంది నిరుపేదలకు ఉపాధిని కల్పిస్తూ 18 వసంతాలు పూర్తిచేసుకుని 19వ వసంతంలోకి అడిగిన సందర్భంలో ఉపాధి హామీ సిబ్బంది మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర 19వ వార్షికోత్సవ సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం నందు వంద రోజులు పూర్తి చేసిన వారిని, వన సేవకులను సన్మానించారు. అనంతరం మిఠాయి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ కుమార్, ఎంపీటీసీ ఎస్. రాము, ప్రసాద్ , రామకృష్ణ, జలీల్ , రంగన్న , దొరబాబు, అనిల్ , సుదర్శన్ , రామకృష్ణ , ఆంజనేయులు , వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు , వన సేవకులు , ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి బయలుదేరిన నాయకులు

ఊట్కూర్ : ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమానికి మండ లంలోని బిజ్వర్ గ్రామం నుంచి పీవై ఎల్ నాయకులు శుక్రవారం బయలుదేరారు. ఈ సందర్భంగా నాయకులు సిద్ధు మాట్లాడుతూ దేశంలో సంవత్స రానికి 2 కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రగల్భాలు పలికినప్రధాని మోదీ దేశ యువతను పూర్తిగా మోసగిం చార న్నారు. యువత వివిధ స్థాయిల్లో విద్య అర్హతలు పొంది ఉన్నా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. అదే విధంగా దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడం నిలిపివేయాలన్నారు. విద్యా వ్యవస్థలో ఆశాస్త్రీయ భావాలు , భూస్వామ్య విలువలు పెంపొందించే విద్య కాకుండా అందరికీ కామన్ స్కూల్ విద్యా విధానం ఉండాలని అన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిం చాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయటం నిలిపివే యాలన్నారు.జాతీయ విద్యావిధానం( ఎన్ ఈ పి ) - 2020 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు ఢిల్లీకి బయలు దేరారు. కార్యక్రమంలో పీ వై ఎల్ నాయకులు రవీందర్ రెడ్డి, నర్సింహ, రాము తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ
నారాయణపేట
శనివారం ఫిబ్రవరి 3, 2024 www.navatelangana.com




## దేశవ్యాప్త సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ

నారాయణపేటటౌన్ : కార్మికులు, రైతుల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న నిర్వహిస్తున్న గ్రామీణ భారత్ బంద్ దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం పిలుపునిచ్చారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో గ్రామీణ భారత్ బంద్ దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ విధానాలన్నీ కార్పొరేట్లకు లాభాలను గడించి రైతు లకు, కార్మికులకు కడగండ్లను మిగిలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తెరచాటున అవే విధానాలను అవలంభించేందుకు ప్రయత్ని స్తు న్నారని విమర్శించారు. కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల రు.నిర్ణయించి అమలు చేయలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను నారాయణపేటజిల్లాలో విజయవంతం చేయాలని కార్మికులకు, కర్షకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర నాయకులు బొక్క కాశీనాథ్, జిల్లా నాయకులు సత్యనారాయణ, ప్రసాద్, చేనేత కార్మిక సంఘం పట్టణ నాయకులు కూనే అంబు, వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కాశప్ప పాల్గొన్నారు.

## పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు

- డీఈఓ అబ్దుల్ గనీ




మరికల్ : మండలకేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో 14 సంవత్సరాలలోపు ఉన్న బాల,బాలికలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని నారాయణపేట జిల్లా డీఈవో అబ్దుల్ గనీ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇటుక బట్టీల దగ్గర నడుస్తున్న పనుల దగ్గర స్కూల్‌లు సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ వేరే ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికుల పిల్లల వివరాలను తెలుసుకొని, వారి చదువుకు ఆటంకం కలగకుండా వారి కొరకు పనిదగ్గర స్కూల్‌లు ఎర్పాటు చేయాలని తెలిపారు. చదువుకోవాల్సిన బాల, బాలికలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కన్మనూర్ పాఠశాల, గాజులయ్య తండా పాఠశా లలను, సందర్శించి అకాడమిక్ స్టాండర్డ్స్ పెంచవలసిందిగా ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ విద్యాసాగర్, హెచ్‌ఎం సదన్ రావు, సీఆర్పి శివ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తొలిమెట్టు కార్యక్రమాన్ని.. జయప్రదం చేయండి : డీఈఓ



నర్వ : ప్రభుత్వం నిర్దేశించిన తొలిమెట్టు లక్ష్యాలను సాధించడం విద్యార్థులకు కీలకమని, పిల్లల్లో అభ్యసనాన్ని మెరుగుపర్చే విధంగా ఉపాధ్యాయులు సరళమైన భాషలో విద్యా బోధన చేసి తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘనీ, ఎ.ఎం.ఓ విద్యా సాగర్ అన్నారు. శుక్రవారం నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. తొలిమెట్టులో భాగంగా విద్యార్థులతో ఉక్తలేఖనం రాయించటం, చదివించారు. విద్యార్థులు ఆంగ్లం ధారాళంగా చదవటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు సొంతంగా రాయటంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ధారాళంగా చదవటంతో మాత్రమే కాకుండా స్వీయ రచన అంశానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. డీఈఓతో పాటు ప్రధానోపాధ్యాయులు మల్లేష్, ఉపాద్యాయులు రాజేష్,హరి శంకర్, నాగలక్ష్మి,సీఆర్పీ రోజా తదితరులు ఉన్నారు.

## అసంఘటిత కార్మికులకు ఈశ్రామ్ భరోసా

- లేబర్ అధికారి రాజ్ కుమార్



నారాయణపేటటౌన్ : అసంఘటిత రంగంలో పనిచేస్తున్న శ్రామికులు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈశ్రామ్ బీమా గుర్తింపు కార్డు ఉన్నచో ఆ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని నారాయణపేట జిల్లా లేబర్ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్డ్‌ను సిఎస్సి సెంటర్లలో ఉచితంగా నమోదు చేసుకోవచ్చన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో తుఫాన్ క్రుజార్ వాహనాల డ్రైవర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి లేబర్ అధికారి రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ డ్రైవర్లకు ఈశ్రామ్ బీమాపై అవగాహన కల్పించారు. ఈశ్రామ్ కార్డు పొందిన కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే బాధిత కుటుంబానికి రూ. 3 లక్షలు, అంగవైకల్యంకు గురైతే రూ. 2 లక్షల సహాయం అందుతుందని తెలిపారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ ఈశ్రామ్ కార్డును ఉచితంగా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ మధు, రఘు, సత్తిరెడ్డి తదితరులతో పాటు100 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

## సబ్ ఇన్స్పెక్టర్‌గా షేక్ మహమ్మద్ నవీద్




క్రిష్ణా : సబ్ ఇన్స్పెక్టర్‌గా షేక్ మహమ్మద్ నవీద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా మహబూబ్ నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వచ్చినట్లు షేక్ మహమ్మద్ నవీద్ తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై విజయభాస్కర్ మహబూబ్నగర్ వీఆర్ కు బదిలీపై వెళ్లారు, అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి మండల పరిధిలో శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలని వారికి భద్రతా భరోసా కల్పించాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్ కర్ణాటక రాష్ట్ర సరిహద్దున ఉన్నం దున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్ మమ్మద్ నవీద్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

# జిల్లా ఆసుపత్రులను పరిశీలించిన కలెక్టర్

నారాయణపేటటౌన్ : నారాయణపేటకు మంజూరైన మెడికల్ కళాశాలను ఈ సంవత్సరమే ప్రారంభించేందుకు నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని, మండలంలోని అప్పక్ పల్లి వద్ద నిర్మాణంలో ఉన్న కొత్త జిల్లా ఆస్పత్రిని పరిశీలించారు. మెడికల్ కళాశాల ప్రారంభానికి తప్పనిసరిగా 220 పడకలతో జిల్లా ఆసుపత్రిని నిర్వహించాల్సి ఉండటంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి పై అంతస్తు భవనంలోని రెండు వార్డులలో అదనంగా మరో 60 పడకలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్‌కు కలెక్టర్ సూచించారు. జిల్లా ఆస్పత్రిలోని పలు వార్డుల పై కప్పు పెచ్చులూడి ఉండటంతో వెంటనే వాటి మరమ్మత్తు పనులను చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పై అంతస్తు భవనంలో 60 పడకలతో కలిపి జిల్లా ఆసుపత్రిలో 120 పడకలు, పాత బస్ స్టాండ్ దగ్గర చిన్న పిల్లల 100 పడకల ఆసుపత్రిని కలిపి మొత్తం 220 పడకలు అవుతాయని కలెక్టర్ తెలిపారు. మెడికల్ కళాశాలను ప్రారంభిస్తే కొత్తగా వచ్చే వైద్య నిపుణుల వసతి





కోసం కలెక్టరేట్ సమీపంలోని బృందావన్ కాలనీలో గల గొల్ల బాలప్ప కు చెందిన అపార్ట్ మెంట్ లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ల ప్లాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఆ అపార్ట్మెంట్ లో పది డబుల్ బెడ్ రూమ్ ప్లాట్లను అద్దెకు తీసుకునేందుకు కలెక్టర్ కోయ శ్రీ హర్ష అపార్ట్మెంట్ యజమాని గొల్ల బాలప్ప తో మాట్లాడారు. ఆయా డబుల్ బెడ్ రూమ్ ప్లాట్లలో అవసరమైన వసతి సౌకర్యాలను ఏర్పాటు చేసి నెల రోజులలో త్వరగా నిర్మించి ఇవ్వాలని యజమానికి సూచించారు. అనంతరం కలెక్టర్ మండలంలోని అప్పక్ పల్లి వద్ద నిర్మిస్తున్న కొత్త జిల్లా ఆస్పత్రి భవనాన్ని పరిశీలించారు. ఆసుపత్రి భవనంలోని రెండో అంతస్తులో విశాలమైన హాల్స్ ను మెడికల్ కళాశాల మొదటి సంవత్సర తరగతుల నిర్వహణ కోసం పరిశీలించారు. వాటితో పాటు 4 ల్యాబ్ ల ఏర్పాటుకు అవరమైన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని కాంట్రాక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఆస్పత్రిలో రెండో అంతస్తులో మిగిలిన పనులన్నింటినీ నెల రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ జైపాల్ రెడ్డి, సంబంధిత ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేద్దాం : మాజీ మంత్రులు

ఊట్కూర్ : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించే ఎంపీ అభ్యర్థి ఎవరైనా సరే ఆ అభ్యర్థిని అందరం కలిసికట్టుగా పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్ , శ్రీనివాస్‌గౌడ్ , మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మక్తల్ పట్టణంలోని వెంకటేశ్వర కన్వెన్షన్ హాల్లో మక్తల్ నియోజకవర్గం" మాజీ శాసనసభ్యులు .చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బి.ఆర్.ఎస్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సన్నాహక సమావేశానికి హాజరైన మహబూబ్ న గర్ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి .తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ , మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ గిడ్డంగుల శాఖ చైర్మన్ రజిని సాయి చంద్ ,చిట్టెం సుచరిత రాంమోహన్ రెడ్డి హాజరయ్యారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయించే ఎంపీ అభ్యర్థి



ఎవరినైనా సరే ఆ అభ్యర్థిని అందరం కలిసిక ట్టుగా పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముఖ్య అతిధి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.



అనంతరం మన్నే శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలం గాణ రాష్ట్రం లో ప్రతి ఇంటికి చేర వేయాలన్నారు. దేశంలో నే నెంబర్ రాష్ట్రం గా తీర్చి దిద్దారని పేర్కొన్నారు. ఎన్నికల ఇంచార్జ్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజ్ తెచ్చం, ఐటీ టవర్ కట్టినం. బీ.ఆర్.ఎస్ బీజేపీ ఒక్కటే అని తప్పుడు సమాచారం చేసి కాంగ్రెస్ వాళ్లు ప్రజలను తప్పుదోవ పట్టించారని అన్నారు. మక్తల్ మాజీ శాసన సభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని, ఎవరూ అధైర్య పడొద్దు కార్యకర్తలును కంటికి రెప్పలా కాపాడుకుంటా, కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఆరు గ్యారెం టీ లు ప్రవేశపెట్టకుంటే గట్టిగా పోరాడదామని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గంలోని బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జములమ్మ దేవాలయంలో పూజలు



ఊట్కూర్ : మక్తల్ పట్టణంలో గ్రామ దేవత జములమ్మ దేవాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏదైనా చదువుతోనే సాధ్యం

- అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్



జోగులాంబ గద్వాల : జీవితంలో ఏదైనా సాధించాలంటే చదువు అన్నింటికి మూలమని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం జిల్లాలోని బాలభవన్ లో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ప్రేరణ మార్గ నిర్దేశక తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్(రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక వెనకబాటు తనం చదువుకోవడానికి అడ్డు కాదని, చదువును యజ్ఞంలా భావించి చదవాలన్నారు. సంక్షేమ శాఖల వసతి గృహాల్లోని 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ మార్గ నిర్దేశక తరగతుల గురించి ఆయన వివరించారు. విద్యార్థులకు చదువు అనేది వారి మానసిక ఎదుగుదలకు తోడ్పాటును అందిస్తుందని అన్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థులకు చదవాలనే పట్టుదల ఉండాలని అన్నారు. రెండు నెలలలో జరగబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 10/10 ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బెడ్ షీట్స్, స్కూల్ బ్యాగులు, ఆల్ ఇన్ వన్ గైడ్స్, వాటర్ బాటిల్స్, బకెట్, మగ్గు, టవల్, స్వెటర్ లతో పాటు ప్లేట్, గ్లాస్, షుస్, నాలుగు జతల యూనిఫామ్స్, స్పోర్ట్స్ కిట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి ,బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిని శ్వేత ప్రియదర్శిని,మహబూబ్ నగర్ సైకియాట్రిస్టు లక్ష్మన్న, సరోజ, వార్డెన్లు ప్రమీల, సుజాత, సుధీర్, శేఖర్, జయరాం సంబంధిత అధికారులు, హాస్టల్ విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జీని.. కలిసిన నారాయణపేట ఎస్సై



నారాయణపేట టౌన్ : నారాయణపేట ఎస్సై ఏ.వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రిన్సిపల్ , జూనియర్ సివిల్ జడ్జీ కం, జేఎంఎఫ్సీ మహమ్మద్ ఉమర్‌ను మర్యాదపూర్వకంగా నారాయణపేట జిల్లా కోర్టులో కలిసి పూల మొక్క అందించారు. అనంతరం నారాయణపేట పోలీస్ స్టేషన్ కు సంబంధించి పెండింగ్ కేసులు, ఎన్ బీడబ్ల్యులపై చర్చించారు.

## నేడు గ్రామసభ

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూర్ గ్రామంలో ని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు గ్రామ స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని స్థానిక పంచాయత్ కార్యదర్శి సుమరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు . గ్రామ ఎంపీటీసీ లు, డీలర్స్, ఏఎన్ఎమ్ లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మహిళా వీ వో ఏ , మహిళా సమాఖ్య సభ్యులు, మేటిలు, గ్రామప్రజ ప్రతినిధులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# జీవవైవిధ్యానికి నిలయాలు చిత్తడి నేలలు

- జాతీయ హరిత దళ పాఠశాల స్థాయి సమన్వయ కర్త వార్ల మల్లేశం

కోస్గి : చిత్తడి నేలలు జీవావైవిధ్యానికి నిలయాలుగా మారి ప్రకృతి సమతుల్యత ను కాపాడుతాయాని జాతీయ హరిత దళ పాఠశాల స్థాయి సమన్వయ కర్త వార్ల మల్లేశం అన్నారు. ప్రపంచ చిత్తడి నేలల సంరక్షణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కోస్గి మండలంలోని ము శ్రీఫా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రకృతి సమతుల్యత లో చిత్తడి నేలల పాత్ర అనే అంశంపై పాఠశాల ఎర్త్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌగోళికంగా జీవవైవిధ్య పరంగా ఎంతో కీలకమైన చిత్తడి నేలలు వివిధ రకాల రసాయన కాలుష్యాల తో పాటు పారిశ్రామిక అభివృద్ధి పేరుతో క్రమంగా కనుమరుగైపో తున్నా యని అన్నారు. తక్కువ లోతుగా ఉంటూ సంవత్స రం పొడుగునా నీరు నిలిచి ఉండే వాగులు, చెరు వులు, చెలమలు, కుంటలు వంటి వాటి తీర ప్రాంతా లను చిత్తడి నేలలుగా పరిగణించవచ్చునని అన్నారు. అనేక జీవ రాశులలో పాటు పక్షులు, మొక్కలు, జంతువులు, వంటి వాటికి మెరుగైన ఆశ్రయం అందిస్తాయని అన్నారు. నీటికి భూమికి అనుసంధానంగా వ్యవహరించే చిత్తడి నేలలు భూమి కోతకు గురికాకుండా కాపాడతాయని భూగర్భ జలాల పునరుత్తేజం కలిగిస్తాయని అ న్నారు. విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహి ంచారు. చిత్తడి నేలల జీవవైవిధ్యన్ని కాపాడు కుంటామంటూ ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో గల చిత్త నేలల వివరాలు డిజిటల్ వీడియో ద్వారా విద్యార్థులు ఈ



సందర్భంగా తిలకి ంచారు. ప్రకృతి వనరులను సాధ్యమైనంతవరకు తక్కువ స్థాయి లో ఉపయోగించడం, వ్యర్థాలను శుద్ధి చేసి తిరిగి వాడడం, రసాయన మందుల విని యోగం తగ్గించడం వంటి పద్ధతులు పాటించడం వల్ల చిత్తడి నేలలు విషతుల్యం కాకుండా కాపాడుకోవచ్చు అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గల పలు చిత్తడి నేలలకు సంబదించిన వీడియో లు తిలకించారు. అనంతరం గ్రామ శివారులోని చిత్తడి నేలలను సందర్శించి ప్రత్యక్ష అవగాహన పొందుతూ నివేదికలుగా రూపొందించారు.

# విద్యార్థులు ఆకర్షణకు గురికావొద్దు

- మక్తల్ ఎస్సై వై. భాగ్యలక్ష్మి రెడ్డి

ఊట్కూర్ : విద్యార్థులు స్కూలు, కళాశాలలో ఆకర్షణకు గురికారాదని మక్తల్ ఎస్ఐ వై భాగ్యలక్ష్మి రెడ్డి . శుక్రవారం మధ్యాహ్నం మక్తల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, బాల్యవివాహాలు, పోక్సో కేసులు, సైబర్ నేరాల నిర్మూలన, ఆకర్షణ, అపరిచిత వ్యక్తుల నుంచి అప్రమత్తంగా ఉండాలని, సెల్ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే వయసులో, యుక్త వయసులో ఆకర్షణకు గురికారాదని, తమ లక్ష్యం పై దృష్టి పెట్టి దాని కనుగుణంగా చదువుకోవాలని, అంతేగాని స్కూల్లో, కళాశాలలో విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కేసులు నమోదు ఐతే వారికి ప్రభుత్వ ఉద్యోగాలు రావని పేర్కొన్నారు. అమాయక విద్యార్థులు ర్యాగింగ్ వల్ల మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య చేసుకునే వరకు వెళుతుందని , స్కూల్లో, హాస్టల్లో, క్యాంటీన్లలో, బస్టాండ్ ఏరియాలలో పోలీసుల నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అమ్మాయిలను ఎవరైనా వేధిస్తే ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఎలాంటి తినుబండారాలు ఇచ్చిన తీసుకోరాదని, కొత్త వ్యక్తులను నమ్మరాదని సూచించారు. విద్యార్థులు చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోరాదని, అమ్మాయిలు, అబ్బాయిలు ఆకర్షణకు గురై చిన్న వయసు లోనే లేచిపోవడం పెళ్లిళ్లు చేసుకోవడం వంటివి జరుగుతున్నాయని, ఆలాంటి వాటికి దూరంగా ఉండాలని మైనర్ గా ఉన్నప్పుడు పెళ్లిళ్లు చేసుకుంటే అబ్బాయిల పై ఫోక్సో కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అలాగే సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుంచుకోవాలని సూచించారు. సెల్ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, లింగన్న, కళ్యాణి, రుక్య నాయక్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

